VISALAANDHRA Phone No 75301 ఉదయం Regd. No. H/VJ47

విశాలాంధ్ర

సంపుటి 27 సంచిక 112 | విజయవాడ 24—8—1977 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఎజంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

ఆరోగ్యమే మహాభాగ్యం
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు బలమునకు
జీవామృతం (రి) ఎమ్ ఎల్ ఎ మద్రాసు-17

సెప్టెంబర్ 22 - 29 తేదీలలో

అధికధరలకువ్యతిరేకంగా దేశవ్యాపఉద్యమం

నిల్వల వెలికితీత, పికెటింగ్‌లు, ధర్నాలు, ప్రదర్శనలకు

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం పిలుపు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

సెప్టెంబర్ 22-29 తేదీలలో దేశవ్యాపితంగా అధిక ధరల వ్యతిరేక ఉద్యమ వారాన్ని పాటించాలని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం పిలుపిచ్చింది.

ఈ ఉద్యమం సందర్భంగా సాధ్యమైనచోట్ల దొంగనిల్వలు వెలికితీసి న్యాయమైన ధరలకు ప్రజలకు ప్రభుత్వంచే పంపిణీ చేయించటంతో బాటు ధర్నాలు, పికెటింగ్‌లు, ప్రదర్శనలు నిర్వహించటం జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ చండ రాజేశ్వరరావు నేడిక్కడ ప్రకటించారు.

ఆగస్టు 18, 21 తేదీల మధ్య జరిగిన కేంద్ర కార్యవర్గం తీసుకున్న నిర్ణయాలను శ్రీ రాజేశ్వరరావు విలేకరుల సమావేశంలో వివరించారు.

జనతా ప్రభుత్వం తీసుకుంటున్న ధరల అధిక పెరుగుదలను అరికట్టటంలో పూర్తి విఫలమైందనీ, ఆ పార్టీలో అనేక మంది హరిజనులు, యితర పేద ప్రజలు చేస్తున్న అనేక ఫిర్యాదులు కేసులను అసలు రికార్డు చేసుకోవడంలేదు. అసలు ఇది కేవలం కులం సమస్య కాదు. జరుగుతున్నదేమిటంటే తమకు కేటాయించిన భూములనుండి హరిజనులను వెళ్ళగొట్టేందుకు అనేక భూస్వాములు, కార్యకులు కలిసికట్టుగా దౌర్జన్యం చేయడానికు కూడా వెనుకాడటంలేదు."

"దూరస్కరణల చట్టాలను జనతా ప్రభుత్వం అమలు పరచకపోవడం. భూస్వామ్య వ్యవహరిస్తున్నదని శ్రీ రాజేశ్వరరావు అధికారంలోకి వచ్చిందని, ఎటువంటి భూసంస్కరణలనైనా ప్రభుత్వం అమలు పరచకపోవడం చెబుతున్నారు."

భూస్వాములు సంతమకు పోగరోలో అనే విషయాన్ని మధ్య ప్రదేశ్‌లో జరిగిన ఘటనే రుజువు చేస్తుంది. అక్కడ మాజీ ఇందిరాపోటు అయిన ఒక భూస్వామి కుమారుడు పిట్టవాకిరి చేయడానికి నిరాకరించి హరిజనులను రక్షించేందుకు ముందుకొచ్చిన స్థానిక కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల ముఖ్యులను కాల్చివేశాడు.

"పరిస్థితి ఎదుర్కొనేందుకు హరిజనులు గిరిజనులు, యితర గ్రామీణ పేదలపై దాడులు కేసుల పరిష్కారానికి రాష్ట్రాల ముఖ్యమంత్రిని బాధ్యులనిగా చేయటంతోబాటు ప్రత్యేక విభాగాలను ఇందుకొరకు ఏర్పాటు చేయాలి. హరిజనులు గిరిజనులు, యితర గ్రామీణ పేదలపై దాడులు జరిగిన సందర్భంలో వెంటనే సకాలంలో గట్టిదర్యాప్తు తీసుకోవలసిందిగా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో పార్టీ కార్యదర్శులను కోరటం జరిగింది" అని శ్రీ రావు ప్రకటించారు.

మార్క్సిస్టుపార్టీతో సంబంధాలు

కమ్యూనిస్టుపార్టీకి సంబంధించి నంతవరకు మేమెప్పుడు ఐక్యతను వ్యతిరేకించలేదు. అందువల్ల మా కార్యకర్తలకు సంబంధించి యిది పెద్ద సమస్యకాదు" అని శ్రీ రాజేశ్వరరావు వివరించారు.

సెక్యులర్ పాఠ్యగ్రంథాల ఉపసంహరణపై నిరసన

సెక్యులర్ దృక్పథంగల వాణిగు పరిత్రను సంబంధించిన పాఠ్య పుస్తకాలను జనతా ప్రభుత్వాలు ఉపసంహరించటం ఎట్లు మరో తిన్నానంలో కార్యవర్గం తీవ్ర నిరసన తెలియచేసింది

జనతా పార్టీలో ఆర్. యస్ యస్ ప్రవేశంపై ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ లౌకిక ప్రజాతంత్ర సంస్థగా పరుగుపెంచాలని జనతాపార్టీ భావించి నట్లయితే కొంత మంది నాయకులు కోరుతున్నట్లుగా ఆర్. యస్. యస్. తమలో చేరటానికి లేక తమ పార్టీ జర్చిన సంస్థకు నాయకత్వం వహించటానికి ఎలా అంగీకరించగలదు అని అయనన్నారు ఆర్. యస్ యస్ తన మతతత్వ ధోరణిని విడనాడలేదని శ్రీ రావు వ్యక్తం చేశారు.

సాయుధ పోరాటం నిలుపుదల

శ్రీ కొండపల్లి సీతారామయ్య నాయకత్వానగల సి.పి.ఐ. [ఎం.ఎల్] రాష్ట్ర కమిటీ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 23

ఆంధ్ర ప్రదేశ్‌లో శ్రీ కొండపల్లి సీతారామయ్య నాయకత్వానగల భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు లెనినిస్టు) రాష్ట్ర కమిటీ ఆగస్టు 8 న తేదీన తమ [illegible] తీర్మానాన్ని ఆ తరువాత విడుదల చేసింది.

తీర్మానంలో జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని తమ అంతిమలక్ష్యంగాను, దానిలో భాగంగా వ్యవసాయ విప్లవాన్ని విజయవంతంగా చేయడం తక్షణ లక్ష్యంగాను పునఃప్రకటించారు.

"ఇందిరా నిరంకుశత్వం ఓడిపోవటం క్రూరం నిర్బంధానికి వ్యతిరేకంగా భారత దేశంలోని పీడిత వర్గాలు సాధించిన విజయమని అభివర్ణిస్తూ "కొందరు జనతా పార్టీ నాయకులు గోరంతలు కొండంతలుచేసి సామాజికంగానే అదొక గొప్ప పరివర్తన అని కాంతియుతంగా జరిగిన మహా విప్లవమని వర్ణించడం వాస్తవానికి వ్యతిరేకం." "కేవలం మోసపూరితం" అని, ప్రజలలో భ్రమలు పెంపొందింపచేస్తూ జరగవలసివున్న రామాణిక విప్లవాన్ని నిరోధించేందుకు అదొక కుటిల యత్నం" అని తీర్మానం చెబుతోంది.

"జనతాపార్టీ అధ్యక్షులు ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాలు నెరవేరడం అసంభవం కొట్టుకుంటి అభ్యుదయకర భావాలుగల వాళ్ళన్న ప్రధానంగా జనతా ప్రభుత్వం ఇందిరా గాంధీ ప్రభుత్వంవలెనే దళారీబూర్జువా బృహత్పూర్వ వర్గాలకు చెందిన అభివృద్ధి నిరోధక ప్రభుత్వమే"నని తీర్మానం పేర్కొన్నది.

జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా సామాజిక పునర్నిర్మాణ సంకల్పంలేకపోయినంత కూడా మార్పు రాలేదు. మనసమాజం యింకా "అర్థ ఫ్యూడల్ అర్ధవలస సమాజంగానే" వుంది, సామ్రాజ్యవాదులు మన దేశాన్ని సహాయం. అప్పులపేరుతోయేదేశంగా కొల్లగొడుతూనే వున్నారు. కాబట్టి "ఫ్యూడలిజాన్ని సమూలంగా నిర్మూలించేంతవరకూ, సోవియట్. అమెరికా సామ్రాజ్యవాదులకు మండి సంపూర్ణంగా విముక్తి సాధించేంతవరకు వ్యవసాయ విప్లవం యిడుమగాగల జనతా ప్రజాస్వామిక విప్లవమొక్కటే" మార్గమని తీర్మానం చెబుతోంది.

మనదేశంలో ప్రాతినిధిక పరిశ్రమమను నెలకొల్పి స్వావలంబనను తొడ్డేందుకు మన రక్షణ పాటవాన్ని ఇనుమడింప చేసేందుకు సహాయంచేస్తూ కష్టకాలంలో అదుకుంటూ వచ్చిన సోవియట్ యూనియన్‌ను నయావలస దోపిడీకి ఒడిగడుతున్న అమెరికా సామ్రాజ్యవాదులు "సహాయాన్ని ఒక గాలగానుగుతోంది ఈ తీర్మానం.

జనతా ప్రభుత్వంపైన "ప్రజలు ఎన్నో త్యాగం త్రమలు పెంచుతున్నా తీరని ఆశాభంగానికి గురికావడంగాక మరింత దుర్భర దారిద్ర్యానికి గురికాక తప్పదు"అని హెచ్చరిస్తూ ఈ ప్రభుత్వంలో పీడిత ప్రజలను పట్టి పీడిస్తున్న దారిద్ర్యం నిర్మూలించటం జరగటం గాని, నిరుద్యోగం, పాక్షిక ఎంప్లాయ్‌మెంటులు నివారించడం గాని, మన దేశంలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడే విధంగా "పిడిత ప్రజల కొనుగోలుశక్తి పెరగటంగాని అసంభవం" అని తీర్మానం పక్కాచేసింది

తీర్మానం యింకా యిలా విశ్లేషించింది [illegible] వాదం చెప్పితింటూ మరణశయ్యపై వుంది వెనుకబడిన దేశాల ప్రజాస్వామిక ఉద్యమాలు పోవరిస్టు విప్లవంలో భాగంగా ముందుకు పోతున్నాయి మన దేశంలోకూడా వ్యవసాయిక విప్లవం యిడుమగాగల జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానుకోవడం అనివార్యం అయినా ప్రస్తుతానికి సాయుధ పోరాటాన్ని అపి విప్లవానికి చైతన్యపూరితమైన ప్రజా పునాదిని నిర్మించడం ప్రధాన కర్తవ్యంఅని తీర్మానం పేర్కొంది.

కేంద్రమాజీమంత్రిబన్సీలాల్ అరెస్ట్

యూత్ కాంగ్రెస్ నిధుల దుర్వినియోగం కేసులో

బివాసి ఆగస్టు 23

రు 5 లక్షల మేరకు యూత్ కాంగ్రెస్ నిధులు దుర్వినియోగం చేశారన్న ఆరోపణపై మాజీ రక్షణమంత్రి శ్రీ బన్సీలాల్‌ను నేటి ఉదయం యిక్కడ అరెస్టు చేశారు.

అవినీతి నిరోధక చట్టం కింద బివానీలో శ్రీ బన్సీలాల్‌పై వ్యక్తిగా దాఖలు చేయబడిన కేసుకు సంబంధించి పంజాబ్ హర్యానా హైకోర్టు పూర్తిస్థాయి మేరకు అయనను బివాని పోలీసు స్టేషనుకు విచారణకు పిలిపించిన అనంతరం వెంటనే అరెస్టు చేశారు

యూత్ కాంగ్రెస్ నిధుల దుర్వినియోగ ఆరోపణపై నేడు దాఖలు అయిన కొత్త కేసులో భారత శిక్షాస్మృతిలోని 420/406/408/467/468/120 బి సెక్షన్ల క్రింద శ్రీ బన్సీలాల్‌ను అరెస్టు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

యూత్ కాంగ్రెస్‌కు చెందిన రు. 3.5 లక్షల రొక్కం, మూడు మెటడార్ కార్లు శ్రీ బన్సీలాల్ దుర్వినియోగం చేశారని బివాని పోలీసుస్టేషన్‌లో దాఖలు అయిన ఎఫ్. ఐ. ఆర్ (ప్రాథమిక సమాచార నివేదిక) తెలుపుతోంది.

పోలీసు సూపరింటెండెంటు శ్రీ రాజ్ సింగ్ అయన్ను అరెస్టు చేశారు.

శ్రీ బన్సీలాల్‌ను స్థానిక న్యాయస్థానం ముందుకు పేపు హాజరు పరుస్తారు. ఈ కేసుతో మరికొందరు కూడా సంబంధంకలిగి వున్నారని పోలీసు వర్గాలు చెప్పాయి. అయితే వారి పేర్లు వెల్లడించలేదు

ఈ రోజు ఈ కేసు దర్యాప్తు అయినట్లు శ్రీ బన్సీలాల్‌కు తెలియడు ఖాదీ వస్త్రాలు ధరించిన శ్రీ బన్సీలాల్‌ను పోలీసు స్టేషన్‌లో అడుగు పెట్టిన మహూర్తమే అరెస్టు చేశారు.

శ్రీ బన్సీలాల్‌కు భోజనం తీసుకు రావడానికి అయన చిన్న తమ్ముడు బివానీలో న్యాయవాది అయిన శ్రీ రణవీర్ సింగ్‌కు అనుమతించినట్లు పోలీసులు చెప్పారు.

అసీమ నిరోధక చట్టం కింద అయనపై దాఖలు అయిన ఇరవై కేసుల్లో శ్రీ బన్సీలాల్ ఇప్పటికే బెయిళ్లు తెచ్చుకున్నారు.

ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తే ఇందిరకు రాజకీయ భవిష్యత్తు వుంది

— జయప్రకాష్

పాట్నా, ఆగస్టు 23

ప్రజాస్వామ్యంలో విశ్వాసాన్ని ప్రదర్శిస్తే, యింకెంతమాత్రం నియంతృత్వ కాంక్ష లేదని ప్రజలకు నమ్మకాన్నగల్గితే శ్రీమతి ఇందిరాగాంధీకి రాజకీయ భవిష్యత్తు వుంటుందని శ్రీ జయప్రకాష్ నారాయణ్ నేడిక్కడ చెప్పారు.

పత్రికలవారితో ఇష్టాగోష్ఠి సమావేశంలో మాట్లాడుతూ శ్రీమతి గాంధీ తన వైఖరి నిర్ద్వంద్వంగా ఇక ప్రజాస్వామ్య మార్పు కొంటే ప్రజాస్వామ్యాన్ని విశ్వాసంతో ఆమోదిస్తే ఆమెకు తన్నకు రాజకీయ భవిష్యత్తు వుంది. ఎందుకంటే ఆమెకు వ్యక్తిత్వం రాలేదని ప్రజలపై నమ్మకాన్ని కలిగి వున్నారని శ్రీ జయప్రకాష్ చెప్పారు.

ఓటమి అనంతరం శ్రీమతిగాంధీ నియంతృత్వ ధోరణి ఏమైన మార్పు వచ్చిందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ "లేదుకాని పరిస్థితుల ప్రభావంవల్ల ఆమె మైనా కొంత మార్పువచ్చి అవకాశాలను త్రోసివుంచ్చలేను" అని అయన చెప్పారు,

శ్రీమతి గాంధీతో మాట్లాడాలేదని ప్రజలు విశ్వాసించడాన్ని యింకముందుకూడా కొనసాగిస్తే భవిష్యత్తులో కూడా గత లోక్ సభ ఎన్నికలలో వలెనే ఆమెను ఆమె పార్టీని తిరస్కరిస్తారు అనిఅయనఅన్నారు

శ్రీమతి గాంధి జయప్రకాశ్‌ల మధ్య యిటీవల జరిగిన సమావేశాలలో అత్యవసర పరిస్థితి విధింపును, జయప్రకాష్ వంటి నాయకుల వల్ల ఆమెనరించిన వైఖరికి ఆమె విచారం వ్యక్తం చేసిందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఆ విషయం అసలు చర్చించలేదు"అని చెప్పారు.

శ్రీమతి గాంధీకి గతంలో కంటే ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తున్నానని జయప్రకాష్ చెప్పిన విషయాన్ని ప్రస్తావించగా" ఆమె పట్ల సద్భావంతోనే అలా చెప్పానని" అయన చెప్పారు నెహ్రూ కుటుంబంతో తనకున్న సంబంధాలను అయన వివరించారు.

సహకార సెంట్రల్ బ్యాంక్ సిబ్బంది సమ్మెకు సంపూర్ణ సంఘీభావం

—ఎ. పి. టి యు. సి. కార్యదర్శివర్గం ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 23

తమ చేతనాలో 15రోజుల హెచ్చింపుకు పరిష్కరంగా డిమాండ్ చేస్తూ ఈనెల 18 నుండి రాష్ట్రవ్యాపితంగా సమ్మె జరుపుతున్న కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి ఎ. పి. టి యు సి. కార్యదర్శివర్గం నేడు సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది.

కృతనిశ్చయంతో కొనసాగుతున్న సమ్మెను భగ్నం చేసేందుకు కార్మిక వ్యతిరేక ఎత్తుగడలకు ఒడిగట్టడం ప్రోత్సహించడం వంటి నిరుపయోగా ప్రయత్నాలుమాని ఉద్యోగుల సహేతుకమైన కోర్కెల పరిష్కారానికి జోక్యం చేసుకోవలసిందిగా కార్యదర్శివర్గం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

కొఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల పోరాటానికి స్థానికస్థాయిల్లో కార్యకర్తలైన అన్ని విభాగ హృదయపూర్వక సంఘీభావం అందజేయవలసిందిగాను తక్షణ పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రికి టెలిగ్రామ్‌లు పంపవలసిందిగా తన అనుబంధ యూనియన్లకు ఎ పి టి యు సి పిలుపునిచ్చింది

ఈ న్యాయమయిన పోరాటానికి హృదయపూర్వక సంఘీభావం తెలుపుతూ అందింపవలసిందిగా యితర అనుబంధాలగల ట్రేడ్ యూనియన్‌లకు అలానే స్వతంత్రంగా పనిచేస్తున్న ట్రేడ్ యూనియన్‌లకు ఎ పి టి యు సి విజ్ఞప్తి చేసింది.

త్వరలో హైదరాబాద్‌టి.వి ప్రసార కేంద్రం ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు ఆగస్టు 23

హైదరాబాద్‌లో మరికో టెలివిజన్ కేంద్రం త్వరలో ప్రారంభం కానుంది. ఇప్పటికే నిర్మిస్తున్న టెలివిజన్ టవర్ దాదాపుగా పూర్తి అయిపోతున్నది. దసరాకా అర్థాంతరంలో కార్యక్రమాలు ప్రసారం చేయడానికి సిద్ధంగా వుంటుంది కేంద్ర ప్రభుత్వ టెలివిజన్ శాఖ సాంకేతిక విభాగాధికారి శ్రీ విశ్వనాథ అచ్యుత దేశాయలు నేటి సాయంత్రం పత్రికా గోష్ఠిలో ఈ విషయం చెప్పారు.

హైదరాబాద్‌లో టెలివిజన్‌కు సంబంధించి అన్ని పనులు సంతృప్తికరంగానే సాగుతున్నాయని ఆయన చెప్పారు. ఈ టెలివిజన్ స్తంభం ఎత్తు మొత్తం 160 మీటర్లు వుంటుంది. 126 మీటర్ల దాకా నిర్మాణ మయ్యాక ఒక ఆటంకం జరగడం వల్లమళ్ళీ దాదాపు 36 మీటర్ల మేరకు నిర్మాణం చేపట్టామని, ఇప్పుడు మళ్ళీ 125మీటర్ల ఎత్తువరకు నిర్మించామని ఆయన అన్నారు.

మరో 10, 15 రోజుల్లో స్తంభం నిర్మాణం పూర్తి అవుతుందని అయితే అన్నిరకాల సాంకేతిక పరీక్షలు జరిగి సంతృప్తి చెందాల్సి వుందని, దానికి కనీసం మరో 15 రోజులు పడుతుందని ఆయన చెప్పారు.

ఇక్కడి కేంద్రానికి 10 కిలోవాట్ ట్రాన్సుమిషన్ శక్తి వుంటుంది. ఈ స్టేషనుకి 80 వేల మీటర్ల వ్యాసార్థంలో గల 430 గ్రామాలకు ప్రస్తుతం టి వి పెట్టి అమర్చుతున్నారు ఈ పాంతంలో మొత్తం 1600 గ్రామాలు వున్నాయి, అయితే 430 కే ఈ సౌకర్యం లభిస్తుంది వీటిలో 244 గ్రామాలు ఇదివరకు "సైట్" కార్యక్రమం క్రింద వచ్చినవే

హైదరాబాదులో వెళ్ళుతున్న సైట్, టి. కేంద్రం దేశంలో ఎవ్వదేశంలోనికేం దంతో సైనా సమానమైన శక్తికలదని ఆయన తెలిపారు.

అమెరికా ప్రభుత్వం ఉపగ్రహం ద్వారా ప్రసారాలు జరపనంహరించడంవల్ల ఇబ్బంది ఏర్పడింది సైట్ కార్యక్రమం క్రింద దేశంలో యిదివరకు ప్రసారంచేసిన ప్రాంతాలలో 40 శాతం మేరకు స్వయంగా అభివృద్ధి టి. వి. కేంద్రాలు నిర్మించి ప్రసారాలు పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదృష్టవశాత్తు జయపూర్, రాయపూర్‌లలో నిర్మించిన కేంద్రాలు ఇప్పటికే ప్రసారాలు ప్రారంభించాయి గుల్బర్గాలో కొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది, హైదరాబాద్‌లో కూడా నిర్మాణం చివరి దశలో వుంది మిగిలిన కేంద్రాలు సంబల్‌పూర్, ముజఫర్‌పూర్ కూడా ఈ సంవత్సరాంతంలోగానే పూర్తి అయిపోతాయని ఆయన చెప్పారు.

తాజావార్త

న్యూఢిల్లీ ఆగస్టు 23

ఎమర్జెన్సీలో నెలకొల్పిన కొరి వార్తా సంస్థ సమూహాలు రద్దుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫార్సు చేసింది.

రెండు ప్రత్యేక వార్తా సంస్థలు ఇంగ్లీషు వార్తా సంస్థ "సందేశ్", ఉర్దూ భాషా వార్తా సంస్థ "వార్త" నెలకొల్పవలసిందిగా కమిటి నేడు పత్రికలకు విడుదల చేసిన మధ్యంతర నివేదికలో సూచించింది.

'సందేశ్', 'వార్త'లరెండిసంయుక్తంగా న్యూస్ ఇండియా అనే అంతర్జాతీయ వార్తల సంస్థను నెలకొల్పాలని కూడా తెలిపింది.

వాడుకభాషలో కొత్త తెలుగు నిఘంటువు

విద్యామంత్రి శ్రీ మండలి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 23

పూర్తిగా వాడుకభాషలో "శబ్ద సాగరము" నిఘంటువు తెలుగు అకాడమీ రూపొందిస్తున్నది

లక్ష పదాలు వుంటే ఈ నిఘంటువు మూడేళ్ళలో పూర్తి అవుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ఇదివరకు వున్న నిఘంటువులన్నీ గ్రాంథిక భాషలో వున్నాయి

భాషలో వచ్చిన మార్పులకు అనుగుణంగా వ్యవహార భాషలో ఈ నూతన నిఘంటువును రూపొందిస్తామని మంత్రి చెప్పారు.

ఈ నిఘంటువు రచనను తెలుగు అకాడెమి డైరెక్టర్ శ్రీ వెంకటస్వామి పర్యవేక్షిస్తారని అన్నారు అయిదుగురు సంపాదకులు 10 మంది వంకరణ కర్తలు ఇందులో పాల్గొంటారు.

అదనపు లక్షల రూపాయలకు పైగా దీనికి వ్యయమౌతుందని ప్రాథమిక అంచనా అయితే 10 లక్షల రూపాయల ఖర్చు కావచ్చునని మంత్రి అన్నారు.

తెలుగు అకాడెమి అకడమిక కౌన్సిల్ జరిపిన సమావేశం శబ్దసాగర రచనకు మార్గదర్శకత్వం వహించే విమిశ్రం భాషా శాస్త్రలోనూ, యితర శాస్త్రాలలను ఉద్ధండులైన అయిదుగురిని ఎంపికచేసి జనరాదులుగా నియమించాలని సూచించింది ఈ సంపాదకుల పేర్లు ఇంకా నిర్ణయం కాలేదు.

ఢిల్లీకి ప్రధాని పునరాగమనం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

పాట్నా గౌహతి, పిల్లంగ్ తదితర ప్రాంతాల్లో రెండు రోజుల పర్యటన ను ముగించుకొని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు తిరిగి ఢిల్లీ చేరుకున్నారు.

అస్సాం మంత్రివర్గంపై విచారణ కమిషన్ ఏర్పాటు అవకాశంలేదు

ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ వెల్లడి

గౌహతి, ఆగస్టు 23

అస్సాంలో శ్రీ శరత్‌చంద్ర సిన్హా నాయకత్వానగల మంత్రివర్గంపై రాష్ట్ర జనతా లెజిస్లేచర్ పార్టీ చేసిన అవినీతి ఆరోపణలపై విచారణకు వెంటనే విచారణ కమిషన్ ఏర్పాటుకు అవకాశం లేదని ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ తెలియచేశారు.

నిర్ణయం చేయబోయేముందు ఆరోపణలను పరిశీలించి చూసి వుందని ఢిల్లీకి వెళ్ళబోయేముందు దిబ్రూఘర్ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని పైవిధంగా అన్నారు

మొదటి ఆరోపణలు విడా విడాలను పరిశీలించవలసి వుంది ఆరోపణలను పరిశీలించనిదే తానేంచేయలేనని ఆయన అన్నారు.

రాష్ట్రమంత్రివర్గంపైన జనతాలెజిస్లేచరు పార్టీ గత జూన్ 8 అవినీతి, ప్రభుత్వ అధికారి దుర్వినియోగం, జవహర్‌నగర్‌లో పరదప్రాంతాలను సందర్శించారు.

ఎ ఐ సి సి సమావేశాల ఏర్పాటుకు ప్రతిపాదనం దుర్వినియోగం తదితర ఆరోపణలు చేసింది.

ఈ ప్రాంతం ప్రజల సమస్యలను తెలుసుకొనేవిమిత్తంతరచుగా ఈప్రాంతాన్ని సందర్శిస్తానని ప్రధాని హామీ యిచ్చారు.

ఐయితే దేరటానికి ముందు ఆయన రాష్ట్ర మంత్రులతో, జనతా పార్టీ డిప్యూటీ నాయకులతో, యితర జనతా పార్టీ వాయకులతో చర్చలు జరిపారు.

దాంపూరు గ్రామ కరణం అరెస్టు

నెల్లూరు, ఆగస్టు 23

దాంపూర్ గ్రామ కరణం శ్రీ వల్లూరామయ్య శ్రీ పి రామకృష్ణయ్య అనే వ్యక్తులను డి. 20 లంచం తీసుకొంటుండగా ఈనెల 20 తేదీన నెల్లూరు అవినీతి నిరోధకశాఖ డిప్యూటీసూపరింటెండెంటు శ్రీ జి నాగేశ్వర్రావు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వీరభద్రరావు సహాయంతో అరెస్టు చేశారు.

ఆ తరువాత అయన్ను సొంత పూచీకత్తుపై విడుదలచేశారు. (ఆ వి.)

సిల్క్ ఫ్యాక్టరీలపై న్యాయ విచారణకు ఆందోళన

రాజీనామా చేసిన కర్నాటక మంత్రి ప్రకటన

బెంగళూరు, ఆగస్టు 23

కర్నాటక ప్రభుత్వ సిల్క్ ఫ్యాక్టరీలు రాష్ట్ర సిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్‌లో జరిగినట్లు చెప్పబడుతున్న దుంభకోణంపై న్యాయవిచారణ జరిపించాలన్న తన డిమాండ్‌పై వత్తిడి చేసేందుకు అందోళన ప్రారంభించడానికి వెనుకాడబోనని విద్య మంత్రి ఎదనికి రాజీనామా చేసిన శ్రీ కె. శ్రీరాములు నేడిక్కడ చెప్పారు

ఈ విషయమై న్యాయవిచారణను ముఖ్యమంత్రి అర్స్ అంగీకరించ లేదని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ప్రకటన లేకను శ్రీ శ్రీరాములు నేడు పత్రికలకు విడుదల చేశారు, కొద్దిరోజుల క్రితం మంత్రివర్గం నుండి రాజీనామా చేసిన శ్రీ యం. మల్లికార్జునస్వామి కూడా పత్రికా గోష్ఠికి హాజరయ్యారు.

త్వరలో హైదరాబాద్‌టి.వి ప్రసార కేంద్రం ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు ఆగస్టు 23

హైదరాబాద్‌లో మరికో టెలివిజన్ కేంద్రం త్వరలో ప్రారంభం కానుంది. ఇప్పటికే నిర్మిస్తున్న టెలివిజన్ టవర్ దాదాపుగా పూర్తి అయిపోతున్నది. దసరాకా అర్థాంతరంలో కార్యక్రమాలు ప్రసారం చేయడానికి సిద్ధంగా వుంటుంది కేంద్ర ప్రభుత్వ టెలివిజన్ శాఖ సాంకేతిక విభాగాధికారి శ్రీ విశ్వనాథ అచ్యుత దేశాయలు నేటి సాయంత్రం పత్రికా గోష్ఠిలో ఈ విషయం చెప్పారు.

హైదరాబాద్‌లో టెలివిజన్‌కు సంబంధించి అన్ని పనులు సంతృప్తికరంగానే సాగుతున్నాయని ఆయన చెప్పారు. ఈ టెలివిజన్ స్తంభం ఎత్తు మొత్తం 160 మీటర్లు వుంటుంది. 126 మీటర్ల దాకా నిర్మాణ మయ్యాక ఒక ఆటంకం జరగడం వల్లమళ్ళీ దాదాపు 36 మీటర్ల మేరకు నిర్మాణం చేపట్టామని, ఇప్పుడు మళ్ళీ 125మీటర్ల ఎత్తువరకు నిర్మించామని ఆయన అన్నారు.

మరో 10, 15 రోజుల్లో స్తంభం నిర్మాణం పూర్తి అవుతుందని అయితే అన్నిరకాల సాంకేతిక పరీక్షలు జరిగి సంతృప్తి చెందాల్సి వుందని, దానికి కనీసం మరో 15 రోజులు పడుతుందని ఆయన చెప్పారు.

ఇక్కడి కేంద్రానికి 10 కిలోవాట్ ట్రాన్సుమిషన్ శక్తి వుంటుంది. ఈ స్టేషనుకి 80 వేల మీటర్ల వ్యాసార్థంలో గల 430 గ్రామాలకు ప్రస్తుతం టి వి పెట్టి అమర్చుతున్నారు ఈ పాంతంలో మొత్తం 1600 గ్రామాలు వున్నాయి, అయితే 430 కే ఈ సౌకర్యం లభిస్తుంది వీటిలో 244 గ్రామాలు ఇదివరకు "సైట్" కార్యక్రమం క్రింద వచ్చినవే

ADMISSIONS OPEN

Employed/Unemployed men and women. Here's the right opportunity to qualify yourselves and find excellent jobs.

We offer correspondence courses for degrees and diplomas in Engineering and Management, which are recognised by the Government of India and Indian Union States. Applications are invited

ENGINEERING COURSES

AMIE (I) AMIETE (I) AMAeSI (I) AMIICHEM E (I) AMI. MECH E(I) I I METALS E (I), SURVEYOR (I) CE (UK) In Civil, Electrical, Mechanical Chemical Metallurgical Mining, Electronics & Tele-Communications Marine, Production, Naval Architect and Electronics & Radio Engineering (All the above courses are recognised by Govt of India and Indian Union States as equivalent to B E/B Tech. degree) AMIAE (Automobile), LTE/LCE/LME/LEE or LC.RE AMIMI (motor industry) City and Guilds (Lond), Electrical Radio & T V, Agriculture, Refrigeration & Air-conditioning, Draughtsmanship (Civil & Mech), Govt of India Radio Officers course and many other engg courses

ADMISSION QUALIFICATIONS SSC/HSC/PUC/Intermediate/B Sc or Diploma with any subjects

MANAGEMENT COURSES

1 ICWA (I), Cost and Works Accountant 2 ICWA (Lond) Cost and Works Accountant 3. Graduateship AMIBM Part A & B in Business Management 4 Govt of India Company Secretaries Examinations 5 Diploma AIBM Business Management 6 C A, Chartered Accountancy 7 Chartered Secretaries (Lond).

ADMISSION QUALIFICATIONS SSC/HSC/PUC/Intermediate/ Graduation or Diploma with any subjects

Choose an institute with proven experience.

Your success depends on your Institute s ability At our Institute, experienced professionals now offer a wide range of facilities to Indian & Foreign students Our facilities include Free books, experienced staff, individual attention, placement department to put you in the right job quick success in exams, practical training and more Choose an institute which is personally interested in your success, in your exams Our thorough training will also ensure your future prospects in your job

For detailed prospectus and admission form, send Rs Seven (for Engineering courses) and Rs Six (for Management courses) by Money Order only, to the Principal.

Institute of Correspondence Studies
151/2, West C.I.T. Nagar, 3rd Street,
MADRAS-600 035. Phone : 443612

విశాలాంధ్ర
1977 ఆగస్టు 24 బుధవారం

శ్రీలంక ఘటనలు

శ్రీలంకలో సంభవించిన హింసాయుత సంఘటనలు చాలా దురదృష్టకరమైనవని విచారకరమైనవని అనవలసి వుంటుంది. తమిళులు అధికంగా వున్న జాఫ్నా రాష్ట్రంలో పోలీసులకు, ప్రజలకు మధ్య ప్రారంభమైన ఘర్షణలు చిలికి చిలికి గాలివానై అధిక సంఖ్యాకులైన సింహళ జాతీయులకు అల్ప సంఖ్యాక వర్గంగా వున్న తమిళుల మధ్య తీవ్ర హింసాయుత చర్యలకు, గృహ దహనాలకు, లూటీలకు, చివరకు హత్యలకు దారితీసాయి. దేశం అంతటా కర్ఫ్యూ విధించడంతో పాటు సైన్యం కూడా రంగంలోనికి దిగింది. హింసాయుత సంఘటనల్లో యింతవరకు 25 మంది చనిపోయినట్లు అధికారులు తెలియచేయగా, మృతుల సంఖ్య 50 వరకు వుండవచ్చునన్నది అనధికార వర్గాల అంచనా. ఉభయపక్షాల వారికి విపరీతంగా ఆస్తి నష్టం జరిగిందని గూడా భావించబడుతున్నది. కొన్ని ప్రాంతాలలో యీ ద్వేషపూరిత ఘటనలతాకిడి భారతీయులకు కూడా తగిలి కొందరు గాయపడడం, కొంత ఆస్తినష్టం జరగడం వంటి దురదృష్ట పరిస్థితులు ఏర్పడినాయి. సహజంగానే భారత ప్రభుత్వం శ్రీలంక ఘటనపట్ల ఆందోళన ప్రకటించింది. అక్కడి భారతీయులకు పూర్తి రక్షణలు కల్పించాల్సిన అవసరాన్ని శ్రీ జయవర్ధనే ప్రభుత్వానికి తెలిపింది.

విభిన్న జాతులు, మతాలు, భాషల ప్రజలున్న దేశాలలో, అందరికీ సమానమైన హక్కులు, రక్షణలు కల్పించడంలో ఏ మాత్రం విఫలం చెందినా, లేదా కొన్ని వర్గాలవారు తమ ఆధిక్యతను ప్రదర్శించడానికి ప్రయత్నించినా, భాషాపరమైన, జాతిపరమైన విద్వేషాలు ప్రజ్వరిల్లి దేశ సమైక్యతకూ, సమగ్రతకు ప్రమాదం వాటిల్లుతుందన్న విషయానికి స్పష్టమైన ఉదాహరణలు శ్రీలంక హింసాయుత సంఘటనలు. నిన్నటిదాకా ప్రతిపక్షంలో వుండి ఈనాడు అధికారంలోనికి వచ్చిన యునైటెడ్ నేషనల్ పార్టీగానీ మొన్నటిదాకా అధికారంలోవున్న శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ గానీ అతి సున్నితమైన అంశాలను జాగరూకతతో పరిష్కరించడానికి ఏ మాత్రం చర్యలు తీసుకోలేదు. అదే జరిగితే 1958లో సింహళ జాతీయులు తమిళజాతీయుల మధ్య రక్తపాతం జరిగి దాదాపు వెయ్యిమంది మృతిచెందే పరిస్థితి, చివరకు తమిళ యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ శ్రీలంక నుండి విడిపోయి వేరే రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే నినాదంతో మొన్న సార్వత్రిక ఎన్నికలలో పాల్గొని గణనీయమైన సంఖ్యలో స్థానాలు సంపాయించేంతవరకు వచ్చి వుండేదికాదు. ఈ నాడు అటు సింహళులు, యిటు తమిళులు కత్తులుదూసి కుత్తుకలు ఉత్తరించే దురదృష్టకరమైన ఘటనలు, అలాగే పరస్పరం తమతమ ప్రాంతాలను వదలివేసి కాందిశీకులుగా మారేపరిస్థితి సంభవించేదికాదు.

అలాగే యిటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో జయూప జయాల ప్రాతిపదిక యీ హింసాయుత చర్యలకు పూర్వరంగంగా వున్నట్లయితే అది దేశ రాజకీయాలపై ప్రమాదకరమైన వైఖరిని కలిగించు తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏమైనా ఉభయ పక్షాల మధ్య సామరస్య పూర్వక వాతావరణం, సంభాషణలు, ఉద్రిక్తతలకు కారణభూతమైన అంశాల పరిష్కృతి యివే. దేశసమైక్యతను సమగ్రతను కాపాడగలవు. అలాగే శ్రీలంకలో నివాసం వుంటున్న భారతీయుల రక్షణకు చర్యలు తీసుకొంటున్నట్లు వచ్చిన వార్తలు భారత ప్రజలకు పూరట కలిగించినా వారిప్రాణాలకు ఆసికి ఏమాత్రం ప్రమాదం లేకుండా తగుప్రత్యేక శ్రద్ధ చూపించాల్సిన బాధ్యత శ్రీలంక ప్రభుత్వం మీద వున్నది.

ఢిల్లీ, బొంబాయిల్లో ఎలక్ట్రానిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

న్యూఢిల్లీ, బొంబాయిల్లో ఎలక్ట్రానిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ల ఏర్పాటుచేసే ప్రతిపాదనలకు తంతిరపాలాశాఖ తుదిరూపు యిచ్చింది.

"టెలిఫోన్ ఒక్కొక్కదానికి పదివేలలైన శక్తి ఉంటుంది. బొంబాయి, ఢిల్లీ కలకత్తాలలో 12 వేల లైన్ల శక్తిగల ఎలక్ట్రానిక్ ట్రంక్ ఆటో మేటిక్ ఎక్స్ఛేంజ్‌ల ఏర్పాటుకు, మొత్తం పదివేల లైన్ల శక్తిగల నాలుగు ఎలక్ట్రానిక్ ఇలెక్ట్రో ఎక్స్ఛేంజ్‌ల నిర్మాణానికి ఈ ప్రతిపాదనలు తంతిపెట్టాం.

"కంప్యూటర్ కంట్రోల్డు ఎలక్ట్రానిక్ స్విచింగ్ సిస్టమ్‌పై మొదటగా ప్రారంభిస్తూ కమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎమ్. అగర్వాల్ నేడిక్కడ తెలిపారు. 10 రోజుల పాటు జరిగే ఈ సెమినార్‌ను ఎలక్ట్రానిక్స్ టెలికమ్యూనికేషన్ కౌంటర్ నిర్వహిస్తోంది. దేశంలోని 30 మంది సీనియర్ ఇంజనీర్లు దీనికి హాజరవుతున్నారు.

ఎలక్ట్రానిక్స్ ఎక్స్ఛేంజీలవల్ల ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఖర్చు తగ్గుతుందని శ్రీ అగర్వాల్ తెలిపారు. ఈ ఎక్స్ఛేంజ్‌లు విశ్వసనీయమైనవి. వీటిని నిర్వహించడం సులభం. పెద్దనగరాల్లో వీటికి కొద్దిగా పరిమితుంది అని చెప్పారు.

దేశంలో క్రమక్రమంగా కంప్యూటర్ కంట్రోల్డు ఎలక్ట్రానిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఈ సంవత్సరాంతానికి ఢిల్లీలో ప్రారంభమవుతుంది. దీనిని భారత తంతి తపాలాశాఖ టెలికమ్యూనికేషన్ పరిశోధన కేంద్రం రూపొందించింది.

ఈ ఆధునాతన పద్ధతి గురించి మనకు తెలిపేందుకు ఎమిమిదిమంది విదేశీ నిపుణులు యిక్కడికి వచ్చారు. ఈ సాయం అందించిన అంతర్జాతీయ కమ్యూనికేషన్ యూనియన్‌ను అగర్వాల్ అభినందించారు.

సవరణ

ఈ నెల 19 వ తేదీ విశాలాంధ్ర 5 వ పేజీ చివరి కాలంలో "ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యకర్తలపై దాడి" అన్న వార్త మూడవ పేరాలో "ఆరోజు సాయంత్రం మజ్దూర్ యూనియన్" వారు వచ్చి మాకు సంతాపం తెలిపిన సమస్యలపై ఎందుకు తర్జనభర్జన జరిగిందంటూ రీజినల్ మేనేజరుతో తగాదాపడి కార్యాలయాన్ని యూనియన్ కార్యకర్తలపై దాడిచేశారు" అనే వాక్యంలో "డివిజనల్ మేనేజర్‌తోగాక ఎంప్లాయీస్ యూనియన్ కార్యకర్తలతో తగాదాపడి కార్యాలయాన్ని చేశారు" అని తరువుకోవాలి. —సం.

కరోలీ ఆరోపణపై దర్యాప్తు: కృష్ణలాంకా సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 23

లోక్‌సభ ఎన్నికలకు పూర్వం రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రాం హ్యూట్రోగా అని చెప్పి అయుద్ధ హెలికాప్టర్ అమ్మకానికి సంబంధించి ఆరోపణలపై దర్యాప్తు జరపించాలని నాటి అటార్నీ జనరల్ అనిసెంట్ తనను కోరినట్లు డాక్టర్ ఆర్. కె. కరోలీ చేసిన ఆరోపణపై దర్యాప్తు జరపించాలని ఆచార్య కృపలానీ కోరారు.

డాక్టర్ కరోలీని, జైట్లీ పెట్టారని అనిసెట్, "గూఢచారిశాఖకు చెందిన శ్రీ రాజేశ్వర్ టెలిఫోన్‌చేసి శ్రీ కృష్ణలానీకు ప్రకటన" తెలిపారు.

హరిజనులు, గిరిజనులు, బలహీనవర్గాలపై అత్యాచారాలు - 3

గాంధీజీ హరిజనోద్ధరణ, అంబేద్కర్ నిమ్నజాత్యుద్ధరణ దళిత పాంథర్ తదితర ఉద్యమాల ప్రాత

"నేటి నుండి పుణ్యక చేతహిందువులలో ఎవరూ అంటరానివారుగా పరిగణింపబడి కూడదు ఇంతవరకూ ఆ విధంగా పరిగణింపబడుతున్నవారు ఎగిక్ నూతులను, పబ్లిక్ పారశాలలను, సత్రాలకొట్లను, తక్కిన పబ్లిక్ సంస్థలను, తదితర హిందువుల వలెనే ఉపయోగించుకొనూడు హక్కు కల్గియుండును. ఈ హక్కు మొదటిదటే అవకాశము కొనే న్యాయశాస్త్రము నందు చేర్చబడును. రుజువుగా అంధముగా చేర్చబడిన యేదేని సర్వజాత్య పార్లమెంటులో అన్నిటికంటె మొట్టమొదట పట్టము నాచివిగూర్చియే చేయబడవలెను.

"అంటరాని వార్నని విడువడదే వారిపైన ఆదార పరంపరంగా చేయబడిన ఆంక్షల నన్నిటిని తొలగింపలో కాంతియుతమును, ధర్మసమ్మతమును అయిన పద్ధతులలో తొలగింపబడం హిందువుల ధర్మమని ఈ సభ వారు అంగీకరించుకున్నారు. అంటరాని వాళ్ళు దేవాలయ ప్రవేశ మొనరించుటకు కూడా హక్కుంగలవారు.

— మదన్‌మోహన్ మాలవ్యా అధ్యక్షతను బొంబాయిలో 1932 సెప్టెంబరు 25 వ తేదీన చేయబడిన తీర్మానం [కాంగ్రెస్ చరిత్ర పేజి 737]

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు భారతదేశం ప్రయత్నించారు. ఈ విచ్ఛిన్నకర యత్నాన్ని. దీని ప్రమాదాన్ని గుర్తించిన గాంధీజీ 1932 సెప్టెంబరు 20 వ తేదీన ఆమరణ నిరాహారదీక్ష పూనారు. అందుపై దేశంలో తీవ్రాందోళన ఏర్పడింది. పరిణామంగా అనధికార స్థాయిలో పూనా ఒడంబడిక జరుగడం, దానిని ప్రభుత్వం కూడా ఆమోదించడం జరిగింది. ప్రత్యేక నియోజక వర్గాలు బదులు నిమ్నజాతుల వారు కూడా సాధారణ నియోజక వర్గాలనుండి పోటీచేయడానికి వారికి ప్రత్యేకంగా కొన్ని సీట్లు కేటాయించడానికి ఈ ఒడంబడికలో అంగీకరించబడింది. ఈ ఒడంబడిక అనంతరం దాదాపుగా జరిగిన హరిజనసేవక సమావేశాలలో పై తీర్మానం చేయబడింది.

1932 పూనాలో జరిగిన ఈ ఒడంబడిక భారత జాతీయోద్యమంలో ఒక భాగంగా అంటరానితనం నిర్మూలించడానికి ఒక మహోద్యమానికి, హరిజనోద్ధరణ ఉద్యమానికి దారితీసింది. అంతకుముందు సహాయ నిరాకరణోద్యమాలలో అస్పృశ్యతా నివారణ ఒక సూత్రంగా ఉన్నప్పటికీ 1932 పూనా ఒడంబడిక తదనంతరం దేశంలో అస్పృశ్యతా నివారణకు నిజంగానే ఒక పెద్ద యత్నం జరిగింది. హరిజనసేవా సంఘాలు, పూనాలో ఏర్పరచడం, అంటరానితనానికి వ్యతిరేకంగా తీవ్రప్రచారం, పాఠశాలల్లో, దేవాలయాలలో ప్రవేశం, నూతులలో, చెరువులలో హరిజనులు కూడా నీరు తోడుకోడానికి అవకాశాలు కల్గించడం మున్నగు కార్యక్రమాలు పెద్ద యెత్తున చేపట్టడం జరిగింది.

అంటరాని వారికి "పంచములు", "అంత్యజులు" అన్న పేరుకు బదులు ఒక గుజరాతీ నాయకుడు సూచించిన "హరిజనులు" అన్న పదాన్ని 1931లో గాంధీజీ వాడడం మొదలు పెట్టారు. హరిజన అన్నపదమే ఆ తరువాత దాదుకలోకి వచ్చింది. "హరిజన" పేరిట గాంధీజీ వారపత్రిక నడిపారు.

తన జీవితాంతం గాంధీజీ హరిజనుల ముద్దరించడం ఒక ప్రధాన కార్యక్రమంగానే తీసుకున్నారు. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత అంటరానితనాన్ని నిషేధించుతూ అనేక చట్టాలు చేయబడినాయి. భారత రాజ్యాంగ చట్టం జాతి మత, కుల వివక్షతలను పాటించరాదని నిర్దేశించింది.

జాతీయోద్యమం కాలంలోను ఆ తరువాత దీర్ఘకాలం హరిజనోద్ధరణకు జరిగిన కృషి పరిణామంగా అస్పృశ్యత దురాచారం నశించినమాట నిజమే. కాని ఈ నాటికీ అన్ని గ్రామీణులలో ఏదోఒకరూపంలో కొనసాగుతూనే ఉంది. అంతకంటే దారుణంగా నేడు వారిపైన హేయమైన అత్యాచారాలు జరుగుతున్నాయి. ఇందుకు కారణం ఏమిటి? హరిజనుల విముక్తి పోరాటం కేవలం సాంఘిక విముక్తి భావమేనా? లేక అంచెదుర్గురి మున్నగు వారు ఎంచినట్లు రాజకీయ హక్కుల సాధనద్వారా హరిజనుల విముక్తి సాధ్యమా? అంబేద్కర్ నడిపిన నిమ్నజాతి ఉద్యమం ఎటు పోతి నిర్వహించింది? ఆయన అనుయాయులు ఆ తరువాత నిర్వహించిన "దళితపాంథర్" వంటి ఉద్యమాలు ఎటువంటి పాత్ర నిర్వహించాయి?

— సశేషం

సుప్రీంకోర్టులో లారీ యజమానుల రిట్ దాఖలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

అత్యవసర చట్టాల చట్టంలోని సెక్షన్ 6 ఎ సెక్షన్‌ల చెల్లుబడిని సవాల్ చేస్తూ ఇద్దరు లారీ యజమానులు పెట్టుకున్న రిట్ పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంజాయిషీ నోటీసులు జారీచేయాలని సుప్రీంకోర్టు నిన్న ఆదేశించింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, ఆర్టికల్ 19 (1, (యస్) మరియు (జి) లను, ఆర్టికల్ 301, 302, 303, 304 లను, అత్యవసర చట్టాల చట్టంలోని నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయని పిటిషనర్లు పేర్కొన్నారు. అత్యవసర సమయాల చట్టాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చేందుకు అవకాశమిచ్చే 40వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని, అసలు తొమ్మిదవ షెడ్యూలు చెల్లుబడిని కూడ వీరు సవాల్ చేశారు తొమ్మిదవ షెడ్యూలు రాజ్యాంగం లోని 14, 19, 32 ఆర్టికిల్సును ఉల్లంఘిస్తున్నదని పిటిషనర్లు పేర్కొన్నారు.

పిటిషనర్లకు చెందిన రెండు లారీలను 19/5 అక్టోబర్ 14 వ నెల్లూరుదగ్గర 126 బస్తాల విద్యుచ్ఛక్తి రవాణా చేస్తుండగా పట్టుకుని స్వాధీనం చేసుకుని దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ ఎగుమతి నిబంధనల ఉల్లంఘనలని క్లాసు 3, 3ఎ లను అత్యవసర సమయాల చట్టంలోని సెక్షన్ 7 (1) ని ఉల్లంఘించినందుకు వీటిని స్వాధీనం చేసుకొనటం జరిగింది.

స్వాధీనం ఉత్తర్వులు సవాల్ చేస్తూ పెట్టుకున్న అప్పీలును అప్పీలేట్ హైకోర్టుదు తిరస్కరించాయి యీ యజమానులు గత్యంతరం హైకోర్టు ముందు అప్పీల్ దాఖలు చేసి ఎమర్జెన్సీ దృష్ట్యా ఉపసంహరించుకున్నారు.

తమ లారీలను స్వాధీనం చేసుకోవటం చట్ట విరుద్ధమని, పోలీసులు సెక్షన్ 6 ఎ; 6 బి క్రింద తమపై తీసుకున్న చర్యలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19 [ఎ) [యస్] [జి] 301 లను విరుద్ధమని పిటిషనర్లు పేర్కొన్నారు.

చట్టంలో సెక్షన్ 6.ఎ అస్పష్టంగా వుందని, స్వాధీనం చేసుకున్న అధికారికి పరికానటువంటి, విచక్షణతో కూడినటువంటి విచక్షణాధికారాన్ని కల్పించడం జరిగిందని, స్వాధీనానికి సంబంధించి, చట్టంలో ఎటువంటి మార్గదర్శక సూత్రాలు లేవని వారు తెలిపారు.

న్యాయమూర్తి శ్రీ ఎ. సి. గుప్తా, శ్రీ పి. పింగూర్‌లతో కూడినధర్మాసనం బెంచు ముందు పిటిషనర్ల న్యాయవాది శ్రీ ఎ. టి. యం. రంగ రామానుజంగారు వాదిస్తూ తమ అస్తులైన లారీలపై అనహేతుకమైన ఆంక్షలు విధించే అత్యవసర సమయాల చట్టంలోని సెక్షన్ 6.ఎ రాజ్యాంగంలోని 19 (1) యస్, (జి) లను ఉల్లంఘిస్తుందని అన్నారు.

పిటిషన్లపై తీర్పు చెప్పేవరకు లారీల స్వాధీనాన్ని నిలుపు చేస్తూ కోర్టు ఉత్తర్వు జారీ చేసింది.

నిర్బంధంగా రుణాల వసూలు నిలుపదలకై డిమాండ్

గిద్దలూరు తాలూకా కమ్యూనిస్టు సమితి తీర్మానం

గిద్దలూరు, ఆగస్టు 23

వర్షాభావంవల్ల తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులనుండి నిర్బంధంగా పన్నులను వసూలు చేయటాన్ని నిలిపివేయాలని గిద్దలూరు తాలూకా కమ్యూనిస్టు సమితి నిర్వాహకుల సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

సమావేశం ఈనెల 16 తేదీన గిద్దలూరులో జరిగింది. శ్రీ కర్నాటి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ నాలాని వెంకటస్వామి సమావేశానికి హాజరైనారు.

జాతీయ సమితి నిర్ణయాలను శ్రీ పూల సుబ్బయ్య, జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయాలను శ్రీ వెంకటస్వామి వివరించారు.

తదనంతరం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దొనపాటి భూపాల రెడ్డి తాలూకాలో ప్రజల నెదుర్కొంటున్న సమస్యలు, తక్షణం పార్టీ తీసుకొనవలసిన చర్యలను వివరించారు.

శ్రీయుతులు తమ్మల పాహెల్ బత్తిని రామయ్య, చవ్వా వెంకటస్వామి, షేక్ కాలీపీరా, టి. సంజీవరాయుడు చర్చలలో పాల్గొన్నారు

తీర్మానాలు

తాలూకాలోని సకలవీధుల బస్సులనన్నీ, పూనలాపాడు గ్రామాలలో భూస్వాములు హరిజనులపై జరుపుతున్న దాడులను తీవ్రంగా ఖండించుతూ ప్రభుత్వం వెంటనే వారికి రక్షణ కల్గుచేయాలని తీర్మానాన్ని ఆమోదించింది.

తాలూకాలో నెలకు మాసాల నుండి వర్షాలు లేనందున పెట్టుపైరులన్నీ ఎండిపోతున్నవి. తాలూకా అంతటికీ ఒకే జలధారమయినకంభంచెరువును ఇంతవరకూ నీరు రాలేదు. అందువల్ల చెరువు కోటలు ఎండిపోయినవి. వర్షానికి వేసుకున్న వరినారుకూడా ఎండిపోయినవి. నదివేల ఎకరములు పంట పోయింది. మిగతా చెరువుల కింద కూడా వరి నారు ఎండిపోయినందున మొత్తం 20 వేల ఎకరములలో వరిపంటకు నష్టం సంభవించింది. ఈ దాడుణ పరిస్థితులను రెవిన్యూ అధికారులు గుర్తించక శిస్తు బకాయిలను వసూలు చేయడం, భూమి తనఖా బ్యాంకివారు అప్పుల వసూళ్ళలో రెడిమోలను, కుట్టుమిషన్లను జప్తుచేయడం దారుణం. కాన నిర్బంధ వసూళ్ళను అపుడం చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించారు.

విద్యుచ్ఛక్తి వాడకం దార్లపై జరుగుతున్న దద్దుళులను తొలగించి కరెంటు కాలిన మేరకు వసూలు చేయాలని ప్రతి నెల బిలు లను చెల్లించడంలో అనేక కష్టాలున్నందున అన్ని మాసాలకి ఒక వర్యాయం వసూలు చేయాలి వద్దనిని ప్రవేశపెట్టాలని కోరుతూ మరో తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

శ్రీమతి గాంధీ కుయుక్తులకు ప్రజలు మోసపోరు

—శ్రీ కామత్

నాగపూర్, ఆగస్టు 23

రాజకీయాలలో తిరిగి ప్రవేశించటానికి మాజీ ప్రధాని శ్రీమతి గాంధీ వేస్తున్న ఎత్తుగడలవల్ల ప్రజలు మోసపోరని జనతాపార్టీ పార్లమెంటు సభ్యులు శ్రీ హెచ్. వి. కామత్ విన్న ఇక్కడ తెలియజేశారు.

హింగన్‌ఘాట్ ఆశ్రమానికి, పాలాకు, మహేష్‌యోగి వద్దకు శ్రీమతి గాంధీ ఇటీవల జరిపిన "యాత్రలను" ప్రస్తావిస్తూ అని శ్రీమతి గాంధీ "నయవంచనలకు ప్రతిరూపమని" అభివర్ణించారు.

శ్రీమతి గాంధీకిగల ఉజ్వలమైన చరిత్ర కంటే మరింత ఉజ్వలమైన భవిష్యత్‌వుందా అన్న ఆకాంక్షను వ్యక్తంచేస్తు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ "ఉజ్వలమైన గతానికి రిక్త" అన్న పదాన్ని వ్యంగ్యంగా శ్రీ జయప్రకాశ్ ఉపయోగించివుండకపోయినట్లయితే ఆయన ప్రకటనకు తాను ఏకీభవించలేనని శ్రీ కామత్ అన్నారు.

"జగ్‌జీవన్‌రామ్‌తో ఏకీభవించను"

జనతాపార్టీ ఇంకా కలగూరగంపగానే వుందని రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ వ్యక్తం చేసిన అభిప్రాయంతో ఏకీభవించనని అన్నారు. ఎర్రదుచేతనంటే కాంగ్రెస్‌పార్టి 1969కి పూర్వం ఆమాటకు వస్తే 1975 లో అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పటికి ముందు వున్నదానికంటే జనతాపార్టి బలంగా వుందని అన్నారు.

దినేష్‌సింగ్ ఎంపిక పేనిమర్శ

ఉత్తరప్రదేశ్ నుండి కేంద్ర మాజీ మంత్రి శ్రీ దినేష్‌సింగును రాజ్యసభకు ఎంపిక చేయటాన్ని ఆయన విమర్శించారు. శ్రీ దినేష్‌సింగ్‌కంటే విశ్వాసపాత్రుడైన జనతాపార్టి సభ్యుని ఎంపిక చేసి వుండాల్సిందని అన్నారు.

1974.75 లో ఒరిస్సాలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని దారుణంగా అణచివేసిన శ్రీమతి నందినీశతపథిని గురించి గొప్పగా చెప్పుకోవలసిన అవసరం లేదని అన్నారు. ఆ విధంగా చెప్పడమంటే ఒరిస్సాలో పార్టీలోని ఒక పెద్దవర్గాన్ని దూరం చేసుకొనటమే అవుతుందని అన్నారు.

మహారాష్ట్ర మంత్రివర్గంలో యిద్దరు సభ్యులపై లోకాయుక్త నమర్పించిన నివేదికను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తిరస్కరించటాన్ని ప్రశ్నించగా విరసనగా లోకాయుక్త రాజీనామా చేయడం మంచిదని అన్నారు.

దేశాభివృద్ధికి హానికరమైన జనతా ప్రభుత్వ విధానాలు

వామపక్ష శక్తుల ఐక్యతకై ప్రకాశంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశంలో పార్టికార్యకర్తలకు శ్రీదాసరి పిలుపు

ఒంగోలు, ఆగస్టు 23

జనతా ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలు దేశాన్ని మితవాద దిశగా తీసుకు వెళతాయని, అని పేద ప్రజల ప్రయోజనాలకు, దేశాభివృద్ధికి హానికరమైన పని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు యిక్కడి పత్రికా విలేకరులకు తెలిపారు.

ఈనెల 8, 9 తేదీలలో యిక్కడ బ్లాక్ పర్సంట్స్ అసోసియేషన్ హాలులో జరిగిన ప్రకాశంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశంలో శ్రీ దాసరి తీసుకొన్న రాజకీయ నివేదికను అన్ని వామపక్ష, ప్రజాతంత్ర పార్టీల మధ్య ఐక్యతా నిర్మాణంలో కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ, నక్సలైట్ గ్రూపులమధ్య ఐక్యత ముఖ్యమైన భాగంగా కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నదని పేర్కొన్నారు.

ప్రకాశంలో తీవ్ర అసంతృప్తి పెరిగి, పోరాటాలకు సన్నద్ధమవుతున్న యీ పరిస్థితిలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజా సంఘాల నాయకులు ప్రత్యక్ష నాయకత్వం వహించి ఆ పోరాటాలను ముందుకు నడిపించాలన్నారు. పార్టీ స్వతంత్ర పునాదిపై పోరాటాలు నడుపుతూనే అన్ని వామపక్ష పార్టీలు, శక్తుల సమైక్యతకై తీవ్ర కృషి చేయాలన్నారు.

ఇటీవలి కాలంలో హరిజన తదితర విభజితులపై పెచ్చుమీరుతున్న భూస్వాముల దాడులను ప్రతిఘటించాలన్నారు.

సమావేశానికి శ్రీ పిన్నక ఎల్లయ్య అధ్యక్షత వహించారు. ముందుగా శ్రీదొండపాటి వెంకయ్య తదితరుల మృతికి సమావేశం శ్రద్ధాంజలి ఘటించింది

చీరాలగిరాలి గ్రామంలో పేదహరిజనులపై భూస్వాములు చేసిన దాడులను ఖండిస్తూ మరో తీర్మానం చేశారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెడవల్లి శ్రీరాములు సమావేశ ప్రారంభాన్నిగురించి వివరించారు. ప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్య, దేవాదాయ ధర్మాదాయ తూములు సాగుదారులు, పేద రైతాంగం పట్టాల సాధనకు ఆందోళన జరపాలన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, ప్రదేశ్ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్య, దేవాదాయ తూముల సాగుదారులు, పేద రైతాంగం పట్టాల సాధనకు ఆందోళన జరపాలన్నారు. పార్టీ స్వతంత్ర పునాదిపై పోరాటాలు నడుపుతూనే అన్ని వామపక్ష పార్టీలు, శక్తుల సమైక్యతకై తీవ్ర కృషి చేయాలన్నారు.

ఇటీవలి కాలంలో హరిజన తదితర విభజితులపై పెచ్చుమీరుతున్న భూస్వాముల దాడులను ప్రతిఘటించాలన్నారు.

సమావేశానికి శ్రీ పిన్నక ఎల్లయ్య అధ్యక్షత వహించారు. ముందుగా శ్రీదొండపాటి వెంకయ్య తదితరుల మృతికి సమావేశం శ్రద్ధాంజలి ఘటించింది

చీరాలగిరాలి గ్రామంలో పేదహరిజనులపై భూస్వాములు చేసిన దాడులను ఖండిస్తూ మరో తీర్మానం చేశారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెడవల్లి శ్రీరాములు సమావేశ ప్రారంభాన్నిగురించి వివరించారు. ప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్య, దేవాదాయ ధర్మాదాయ తూముల సాగుదారులు, పేద రైతాంగం పట్టాల సాధనకు ఆందోళన జరపాలన్నారు. పార్టీ స్వతంత్ర పునాదిపై పోరాటాలు నడుపుతూనే అన్ని వామపక్ష పార్టీలు, శక్తుల సమైక్యతకై తీవ్ర కృషి చేయాలన్నారు.

ఇటీవలి కాలంలో హరిజన తదితర విభజితులపై పెచ్చుమీరుతున్న భూస్వాముల దాడులను ప్రతిఘటించాలన్నారు.

సమావేశానికి శ్రీ పిన్నక ఎల్లయ్య అధ్యక్షత వహించారు. ముందుగా శ్రీదొండపాటి వెంకయ్య తదితరుల మృతికి సమావేశం శ్రద్ధాంజలి ఘటించింది

చీరాలగిరాలి గ్రామంలో పేదహరిజనులపై భూస్వాములు చేసిన దాడులను ఖండిస్తూ మరో తీర్మానం చేశారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెడవల్లి శ్రీరాములు సమావేశ ప్రారంభాన్నిగురించి వివరించారు. ప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్య, దేవాదాయ ధర్మాదాయ తూముల సాగుదారులు, పేద రైతాంగం పట్టాల సాధనకు ఆందోళన

పాతికేళ్లుగా నివాసమున్న కార్మికుల యిళ్ళు నేలమట్టం

బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి కమిటీ చర్య: యాతనకు గురవుతున్న కుటుంబాలకు సౌకర్యానికై కమ్యూనిస్టు నాయకుని వినతి

ఆసిఫాబాద్, ఆగస్టు 23

ఆదిలాబాద్‌జిల్లా ఆసిఫాబాద్ తాలూకా బెల్లంపల్లి పట్టణంలో పోలీసుసేవను ఎదురుగా వున్న ఐదుగురు పేద కార్మికుల ఇళ్ళను పట్టణ అభివృద్ధి కమిటీవారు పడగొట్టారు.

కలెక్టరు, కంపెనీ అధికారులు దగ్గరుండగానే యీ కార్యక్రమం యీనెల 7 వ జరిగింది.

ఆరోజునుండి ఆ కార్మికుల కుటుంబాలు నిలువ నీడలేక వర్షాలకు తడిచిపోతూ చిల్లరతో యమయాతన పడిపోతున్నారు

గవర్నరు ఆదిలాబాద్ వచ్చిన సందర్భంగా యీనెల 10 వ యీనిరాక్రయలు వెళ్ళి దరఖాస్తులు యిచ్చారు. యీనెల 18 వ తేదీన రెవిన్యూమంత్రి శ్రీ నర్సారెడ్డి బెల్లంపల్లి వచ్చి కూలగొట్టిన యిళ్ళను పరిశీలించారు. సందర్శనం ప్రజలతో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. నరసయ్య మంత్రితో కలుసుకొని యీ పేదల యిళ్ళు పడగొట్టడం అన్యాయమని, తిండి, బట్ట కరువైన యీ పేద కుటుంబాలు యిప్పుడు నిర్వాసితులై బాధలు పడుతున్నారని, వెంటనే తగిన తర్వత తీసుకొని, వారికి యిళ్ళ కట్టించాలని కోరారు, తప్పనిసరిగా వెంటనే తర్వలు తీసుకొనగలరని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రివెంట పార్లమెంటుసభ్యులు శ్రీ నర్సింహారెడ్డి, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అర్జునరావు, శ్రీ యం. యస్. దేవ్‌షా కూడా వున్నారు.

25 సంవత్సరాలుగా నివసిస్తున్న యీ పేద కార్మికుల యిళ్ళను నేలమట్టంచేయడం సహించరాని విషయమని, వెంటనే వారికి నివాస సౌకర్యం కలిగించి, నష్టపరిహారం యిప్పించాలని, యీ అన్యాయానికి బాధ్యులైన వారిపై తగినతర్వ తీసుకొనాలనీ ఆందోళన చేయవలసి వస్తుందని తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ నర్సయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు కె. రామస

పెరుగుతున్న పెట్టుబడిదారుల లాభాలు: తరుగుతున్న కార్మికవర్గ నిజవేతనాలు

బోనస్ పునర్విభజన ద్వారా వచ్చిన 250 కోట్లు, అనవసరపు డివిడెండు రూపాలో చెల్లింపుల్లో వచ్చిన 326 కోట్లు మొత్తం 576 కోటు కార్మికుల, ఉద్యోగుల చేతుల్లోకి వస్తుందనీ ఇంత డబ్బు దేశంలో అదనంగా చేలామణీలోకి రావడం వలన ద్రవ్యోల్బణం హెచ్చిపోకుండా ప్రభుత్వం జాగ్రత్తపడుతుందని ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. యమ్. పటేల్ విజ్ఞప్తి చేశారు. ఇది కార్మికుల దేశభక్తి కర్తవ్యంగా ప్రధాని మొరార్జీ దేశాయ్ పేర్కొన్నారు

తమ విజ్ఞప్తి ఫలితంగా యీ రూ 576 కోట్ల లోను సుమారు వంద కోట్లు పొదుపు కాగలదని తాను ఆశిస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలియజేశారు.

కాంగ్రెస్ వాదనలే జనతా వాదనలు

అధిక ధరలు ఎలా వస్తున్నవి. బోనసలను కార్మికులకు యిస్తే దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి పోతుందన్న ఎకుంటి సిద్ధాంతాలు సాక్షాత్తు దూసి లోగడ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండింటిని కార్మికులకు నిరాకరించిందో ఇప్పుడు జనతా ప్రభుత్వం కూడా అనేకుంటి సిద్ధాంతాలను వల్లెవేస్తూ కార్మికులు తమ చేతుల్లోకి యిస్తూన్న మొత్తాలను జాతీయాభివృద్ధి నిధుల్లో పొదుపు చేయాలని వారిస్తున్నది ద్రవ్యోల్బణానికి ధరలు పెరుగుదలకు అసలు కారణాలను మరుగుపరచే వాదన యిది

కార్మికులు, ఉద్యోగులు మొదలైన స్థిరాదాయాలు కల్గిన వారికి అధిక ధరలు ఎలా వస్తున్నవో యిస్తే వేతనాలు పెంచితే బోనసులు యిస్తే ధరలు పెరిగి పోతాయి అన్న వాదన పెట్టుబడిదారీ వర్గాలు వారి ప్రతినిధులైన ఆర్థిక వేత్తలు చేసే వాదన ఇది కార్మికుల ఉద్యోగుల శ్రమశక్తిని దోచుకొని తద్వారా తమ లాభాలు పెంచుకుంటూ దాదాపు మరుగునపరచుకోడానికి వీరు చేసే వాదన

అసలు అధిక ధరలకు ఎలా వస్తున్నవి వేతనాలు పెంచ వలసిన అవసరం ఎందుకు కల్గుతుంది? ధరలు పెరిగినందున జీవన వ్యయం పెరుగుతున్నది కార్మికుల నిజ వేతనాలు తరిగిపోతున్నాయి తరిగిన వేతనాల విలువను భర్తీ చేసుకునేందుకే జీవన వ్యయ సూచిలో పెరిగిన పాయింట్ల మేరకు ఎలవెన్సులు పెంచ వలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎలవెన్సులు పెంచినందున కార్మికుల ఉద్యోగుల కొనుగోలు శక్తి అదనంగా ఏమీ పెరగలేదు తరిగిన కొనుగోలు శక్తి మాత్రమే భర్తీ చేసుకుంటుంది

అదే విధంగా బోనస్ విషయం చూద్దాం బోనసును వాయిదా వేయడమే వేతనం లో బోనసభాగం నిల్చి పోతుంది అంటే కార్మికులు పెట్టిన శ్రమశక్తి అనుగుణంగా యివ్వవలసిన ప్రతిఫలం ఎప్పటికప్పుడు యివ్వకుండా తరువాత యివ్వడమే అవుతున్నదే బోనసు

కార్మికుల చేతుల్లోకి వచ్చే అదిక ధరల ఎలవెన్సులు గాని బోనసులుగాని వారు కోల్పోతున్న శ్రమశక్తిని తిరిగి భర్తీ చేసుకొనేందుకు వారి జీవన ప్రమాణాలు నిలబెట్టుకొనేందుకే సరిపోతాయి అంతే వాటి లాభాలు, మిగుళ్లు మాత్రం కావు వారి వేతనాల స్థాయి పెంగడం లేదు.

లాభాలు పెరిగాయి నిజ వేతనాలు తరిగాయి

గత 30 సంవత్సరాలుగా దాదాపు దేశ కార్మికవర్గం ఎన్నో పోరాటాలు జరిపి డి.ఎ బోనస ముప్పుగు హక్కులు ఎన్ని సంపాదించుకున్నా వారి నిజ వేతనాలు పెరగలేదు కాని అది సమస్యంలో పెట్టుబడిదారీ వర్గాల లాభాలు, ఆస్తులు మాత్రం పెరిగాయి

తాజా బిర్లా తిరిగిన పెట్టుబడిదారుల ఆస్తులు ఈ విధంగా పెరిగాయి.

	బిర్లాలు		తాతాలు	
1951	51 కోట్ల	14 లక్షలు		75 కోట్లు
1964	292 ,,	72 ,,	411 కోట్ల	72 లక్షలు
1966	458 ,,	84 ,,	505 ,,	36 ,,
1971	487 ,,	11 ,,	535 ,,	86 ,,
1973	601 ,,	76 ,,	608 ,,	66 ,,
1975	1035 ,,	—	97 ,,	—

అంటే రెండున్నర దశాబ్దాల కాలంలో బిర్లాల ఆస్తులు 21 రెట్లు పెరిగాయి తాతాల ఆస్తులు 10 రెట్లు పెరిగాయి

తాతా బిర్లాల ఆస్తులే కాదు రు 100 కోట్ల ఆస్తులు మించిన 20 మంది బడా పెట్టుబడిదారీ కుటుంబాలు తమ ఆస్తులను విపరీతంగా పెంచుకున్నారు ఈ 20 కుటుంబాల చేతుల్లో 1972-73 నాటికి రు 3516 కోట్లు ఉంటే 1975 76 నాటికి రు 4966 కోట్లకు పెరిగాయి అంటే ఈ 20 కుటుంబాల ఆస్తులు ఒక నాలుగేళ్లలో 41 2 శాతం పెరిగాయి

కార్మికవర్గ నిజాదాయాలు తరిగి పోయాయి

పెట్టుబడిదారుల ఆస్తులు ఇలా పెరిగి పోతుంటే కార్మికవర్గ నిజ వేతనాలు క్రమంగా తరిగిపోతూ వచ్చాయి

నిజవేతనాల సూచి

(1939 100)

1947	87
1951	100

1939 లో ఉన్న నిజవేతనాల సూచి 1947 నాటికి ఎడిపోయి మళ్ళీ 1951 లో అంతకుముందున్న స్థాయికి చేరింది

కాని పెట్టుబడిదారుల లాభాలు మాత్రం విపరీతంగా పెరిగాయి రిజర్వ్ బ్యాంకు లెక్కల ప్రకారం 1973 74 నుండి 1974 75 వచ్చే నాటికి 1650 పెద్ద కంపెనీలు తమ లాభాలను 35 శాతం పెంచుకొన్నాయి

ద్రవ్యోల్బణానికి అసలు కారణాలు

కార్మికులకు అధిక ధరల ఎలవెన్సులు బోనసులు యిచ్చినంత మాత్రానే ద్రవ్యోల్బణం పెరిగిపోదు ధరలు పెరిగిపోవు అందుకు అనేక కారణాలు పేరేకున్నాయి ప్రభుత్వం పెట్టుబడిదారులపై భూస్వాములపై వృద్ధి క్రమానుగతంగా పన్నులను విధించడం వారి వలపలపై ప్రత్యక్ష పన్నులు, అధిక లాభాలపై పన్నులు దండుకుంటూ, తద్వారా అధిక వనరులు సమకూర్చుకోకుండా లోటుబడ్జెట్ విధానాలను అవలంబించుతుంది. విత్తక్షణా రహితంగా నోట్ల ముద్రణాన్ని పెంచుతుంది.

ధరార్థ వర్గాలపై నేడే ప్రత్యక్షపన్నులు పెంచకుండా సామాన్య ప్రజలపై నేడే పరోక్ష పన్నులు పెంచుతుంది ఇందువలన కూడా ధరలు పెరుగుతున్నాయి

పెట్టుబడిదారులు ఎలా కనీసం రు 700 నుండి 1000 కోట్ల వరకు పన్నులు ఎగ వేస్తున్నారు. అదంతా బాహాటంగా మార్చి వేస్తున్నారు ఈ విధంగా యిన డబ్బు వడ్డీ హేతువేత కోట్లకు పెరిగి దేశంలో ఒక పోటీ ఆర్థిక వ్యవస్థను నడుపుతోంది. ద్రవ్యోల్బణానికిదీ ప్రధాన కారణం

అలాగే జాతీయంచేయబడిన బ్యాంకులు ఇతర ఆర్థిక సహాయ సంస్థలనుండి పెట్టుబడిదారులు ఏలా సంవత్సరాల్లో అప్పులు పొందుతున్నారు. 1976 లో ఈ అప్పులు 874 కోట్లున్నాయి తమ లాభాలను దాచుకొంటూ వేలా ధనాన్ని ఈ విధంగా తమ వర్తకమార్గాలు వినియోగించుకుంటున్నారు దళారీ వ్యాపారాలకు వినియోగించుకుంటున్నారు

విదేశీ వాణిజ్యంలో అండర్ ఇన్వాయిసింగ్, ఓవర్ ఇన్వాయిసింగ్ ద్వారా అనేక వందల కోట్లు గుప్తధనం కూడబెడుతున్నారు.

ఇవన్నీ దేశంలో ద్రవ్యోల్బణానికి దారి తీసేందుకు దారితీస్తున్నాయి అంతే కాని కార్మికులకిచ్చే డి.ఎ, బోనస ద్రవ్యోల్బణ వత్తిడులకు దారి తీస్తాయని వాదించడం ప్రజల కళ్ళలో దుమ్ము కొట్టడం మాత్రమే

పెట్టుబడిదారులు లాభాలు పెంచుకుంటూ కార్మికులు కడుపు కట్టుకొని పొదుపు చేయాలనడం కార్మికవర్గాన్ని అవహేళనం చేయడమే అవుతుంది

కాంగ్రెస్ ప్రభుత్వం 1976 లో ప్రచురించిన లెక్కల ప్రకారం 1962 1972 దశాబ్దంలో పారిశ్రామిక కార్మికుల నిజవేతనాలు ఇలా ఉన్నాయి

నిజవేతనాల సూచి

1961	—	100
1962	—	103
1963	—	103
1964	—	94
1965	—	97
1966	—	95
1967	—	91
1968	—	94
1969	—	101
1970	—	101
1971	—	101
1972	—	103

దీనిని బట్టి మధ్యలో కొంత హెచ్చినా, తగ్గినా 1962 లో కార్మికుల వేతనాలు స్థాయి ఎంత వున్నదో 1972 లో కూడా అంతే వున్నది నిజవేతనాలు ఎట్టి పెరుగుదల లేదు.

—"భరద్వాజ్"

గ్రామీణ ఆరోగ్య ప్రత్యామ్నాయ పథకం

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సూచన

కొచ్చిన్, ఆగస్టు 23

కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఆరోగ్య పథకానికి ప్రత్యామ్నాయ పథకాన్ని రెండు రోజులుగా యిక్కడ సమావేశం అవుతున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దక్షిణ రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం సూచించింది

కనీసం 10వ తరగతి పాసైన ఒక సంవత్సరంపాటు వాతావరణ కాలుష్యం అంటువ్యాధులతోసహా ఎదురవ ప్రాంతాల పారిశుధ్యం వ్యాధినిరోధక పద్ధతులు సమతూకం తగిన ఆహారం పౌష్టికాహారం, కుటుంబ నియంత్రణలో శిక్షణ పొందిన ఆరోగ్య భద్రతా కార్యకర్తల ఏర్పాటు చెయ్యాలనీ ఆ కార్యకర్తలు వ్యాధినిరోధక కార్యకలాపాలలో కేంద్రీకరించి కృషి చెయ్యాలనీ తెలిపింది

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దక్షిణ మండలశాఖను ఏర్పాటు చెయ్యాలని సమావేశం నిర్ణయించినట్లు దక్షిణ మండలశాఖ కన్వీనరు శ్రీ టి యం. పాల్ నెడిక్కుడి చెప్పారు

ఎదివిరామణ వయసువచ్చిన డాక్టర్లు గ్రామీణ ప్రాంతాల్లో పనిచెయ్యడానికి అంగీకరిస్తే మరో ఐదు సంవత్సరాలకి వారి సర్వీసు పొడిగించాలి వారి వేతనంలో 50 శాతం గ్రామీణ ప్రాంత అలవెన్సు యివ్వాలి

ప్రభుత్వ సర్వీసులో ప్రవేశించే మెడికల్ గ్రాడ్యుయేట్లను మొదటి ఐదు సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాలలో పనిచేయించాలి 100 శాతం ప్రాంతంలోనూ గ్రామీణ ప్రాంత అలవెన్సుగా యివ్వాలి ఐదు సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాలలో సర్వీసు పూర్తిచేసిన గ్రాడ్యుయేట్లను మళ్ళీ తమే పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులకు పంపేందుకు అనుమతించాలని తెలియజేసింది

శ్రీ అట్లూరి పురుషోత్తం నియామకం

విజయవాడ ఆగస్టు 24

సిద్ధార్థ కళాశాల పీఠమాధిపతిని పద్మశ్రీ సిద్ధార్థ ఎలిక్ స్కూలును స్థాపించిన ఎకడెమి ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ అసోసియేట్‌గా శ్రీ అట్లూరి పురుషోత్తం నియమించబడినారు.

శ్రీ పురుషోత్తం స్థానిక లయోలా కళాశాలలో పెక్కు సంవత్సరాలు లెక్చరర్‌గా పని చేశారు కోదండ కవి అరి కళాశాల ప్రిన్సిపాలుగా పనిచేసి రిటైర్ అయ్యారు ఆయన ప్రముఖ విద్యావేత్త విద్యారంగంలో తీసుకరావలసిన మార్పులపై పెక్కుర్యాసములు చేశారు

1977 78వ సెక్షు విద్యా సంస్థలను ప్రారంభించాలని ఆశిస్తున్నట్లు అకాడమీ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

సభలు-సమావేశాలు

గుంటూరు జిల్లా రైతుసంఘ కౌన్సిల్ సమావేశం ఈ నెల 26 వ తేదీ ఉదయం 11 గంటల నుండి గుంటూరులోని సంఘ కార్యాలయం మల్లయ్య లింగం భవన్‌లో జరుగుతుంది.

* * *

ఖమ్మం జిల్లా యువజనసమాఖ్య కౌన్సిల్ సమావేశం ఈ నెల 28 వ తేదీ ఆదివారం ఉదయం 12 గంటల నుండి కొత్తగూడెం "శేషగిరి భవన్"లో జరుగుతుంది.

* * *

పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 24 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుండి చింతలపూడి లోని పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

26 8 77 తేదీ శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు తూ గో. జిల్లా అమలాపురం తాలూకా దేవాదాయ ధర్మాదాయ సంస్థల రైతుల సభ అమలాపురంలో జరుగుతుంది.

* * *

2 9.77 తేదీ శనివారం 12 గంటలకు తూర్పుగోదావరిజిల్లా పెంట్రల్ దేవాస్థానాల విద్యుత్ వినియోగ రైతాంగ మహాసభ అమలాపురంలో జరుగుతుంది.

* * *

3 9 77 తేదీ 12 గంటలకు తూర్పు గోదావరిజిల్లా యూనైటెడ్ ఫ్రంట్ మరియు అప్‌లాండ్ ఏరియా విద్యుత్ వినియోగ రైతాంగ మహాసభ కాకినాడలో జరుగుతుంది.

ఐ.ఎన్.టి.యు.సి. నాయకత్వానికి స్వస్తి

గుంతకల్లు మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రకటన

గుంతకల్లు ఆగస్టు 23

గుంతకల్లు మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఐ.ఎన్.టి.యు.సి. నాయకత్వం నుండి ఎ.ఐ.టి.యు.సి. లోనికి మార్చబడినట్లు యూనియన్‌కు ఐ.ఎన్.టి.యు.సి.కి ఎలాంటి సంబంధం లేదని కార్మికులంతా ఏకగ్రీవంగా తీర్మానించినట్లు యూనియన్ ఒక ప్రకటనలో పేర్కొన్నది

శ్రీ ఎం. లింగమూర్తి అధ్యక్షునిగా, శ్రీ ఎ. జోసఫ్ ఉపాధ్యక్షులుగా, శ్రీ పోలోన్న ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ఆర్. ఆదినారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, శ్రీ ఎన్. గుర్రయ్య, పి. జోసఫ్ కోశాధికారులుగా మరో 12 మంది కార్యవర్గ సభ్యులుగా కార్యవర్గం ప్రకటించబడింది

సురేష్ తొలగింపు

శ్రీ పి. సురేష్ మునిసిపల్ ఎంప్లాయీస్ సంఘం కార్యదర్శిగావుంటూ చేసిన దుర్వినియోగాలను పేర్కొంటూ అతనిని యూనియన్‌నుండి తొలగించినట్లు యూనియన్‌కు అయనకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించ బడింది

న్యూఢిల్లీ ఆగస్టు 28

రుమేనియా జాతీయ దినోత్సవం సందర్భంగా ఆదివ ఆధ్యక్షుడు నికొలాయ్ సెసెస్కూకు రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి ఈ శుభాకాంక్షల సందేశం పంపారు.

తెలుగు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులకు
బి-టెక్స్ కంపెనీ

శ్రీ వీరేంద్ర ఎన్నిక

ఎ. ఐ. యస్. ఇ. సి. అధ్యక్షులుగా

న్యూఢిల్లీ, ఆగస్టు 22

ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ సంపాదకులు శ్రీ వీరేంద్ర పచ్చేరువాడు ఆలిండియా స్టూడెంట్స్ ఎడిషన్ కాన్ఫరెన్సు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ సంవత్సరం 90 శాతానికి పైగా వోట్లు పోలైనట్లు ఆ ప్రకటన తెలిపింది

ఎయిర్ ఇండియా ఉద్యోగులకు రక్షణ నిబంధనల వర్తింపు రద్దు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

ఎయిర్ ఇండియా, ఇండియన్ ఎయిర్ లైన్స్‌లో ఆపరేషన్, విమానాల ఓవర్ హాల్ కార్యకలాపాలతో సంబంధం కల ఏ ఉద్యోగానికైనా, దేశ రక్షణ నిబంధనల లో 119 వ నిబంధన భారత అంతరంగిక భద్రతా చట్టం నిబంధనలు వర్తిస్తాయని ఉత్తరువును ప్రభుత్వం ఉపసంహరించుకుంది.

రక్షణ నిబంధనలలోని 119 వ నిబంధన, అందుకు సంబంధించిన ఉద్యోగుల సర్వీసు నిబంధనలను క్రమబద్ధం చేస్తుంది ఆయా ఉద్యోగులు ఉద్యోగం మానివేయడానికి సంసిద్ధమని మూడు నెలల్లోగా నోటీసు యివ్వడానికి ఆ నిబంధన అనుమతించదు.

పై ఉత్తర్వులను అమలులో వుంచడం అవసరం లేదని కేంద్రం భావించినందున పై ఉత్తరువును ఉపసంహరించుకోవాలని కార్మిక మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్లు ఒక అధికార ప్రకటనలో తెలియ జేశారు.

విశాఖలో సూపర్ బజార్ ఉద్యోగుల నిరసన సమ్మె

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం ఆగస్టు 23

సూపర్ బజారులో పనిచేస్తున్న 80 మంది ఉద్యోగులకు కొన్ని కారణాలపై బోనస్ నిరాకరించడం. ఉద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారానికి నిరసిస్తూ పనిచేస్తున్నవారు 31 సూపర్ బజార్ శాఖలు, 28 కౌంటర్లలో పనిచేస్తున్న 220 మంది ఉద్యోగులు ఈనెల 19 నుండి సమ్మెలోకి దిగారు

సూపర్ బజార్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ పి.రావు పై సమస్యలను మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. రామారావు దృష్టికి తీసుకొచ్చినప్పటికి ఆయన కాలయాపన చేస్తున్నట్లు తెలిపారు

ఈనెల 19 న సమస్యల పరిష్కారానికై శ్రీ పి.రావు ఒత్తిడి తీసుకురాగా ఆగ్రహోదేశకుడై ఎం డి దుర్భాషలాడి అవమానపరచడంతో ఉద్యోగులు నిరసన సమ్మెకు పూనుకున్నారు

సూపర్ బజార్ ఉద్యోగ నాయకులు తమ సమస్యల పరిష్కారానికి తోడ్పడ వలసినదిగా ఆంధ్రప్రదేశ్ చేప్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యం. వి. భద్రయ్యను కోరడంతో, ఆయన రాజీ ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇది యిలా వుండగా పేపేకింగ్ డైరెక్టరుగా శ్రీ వి. వి రామారావు వచ్చినప్పటినుండి నెల అమ్మకం దగ్గోపరు రు 30 లక్షలనుండి 20 లక్షలకు తగ్గిందని, సూపర్ బజార్ బ్రాంచీలలో అత్యవసర వస్తువులను ఎప్పటికప్పుడు సరఫరా చేయనందువల్ల రు 50 లక్షల వ్యాపారం దెబ్బతిన్నదని ఉద్యోగ ప్రతినిధులు తెలియజేస్తున్నారు.

డా॥ ఎం ఆర్ దీక్షిత్ (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతన సూపర్ బజార్ పరిరక్షణ సమితి యాజమాన్యానికి మధ్య సహకారం, సుహృద్భావం కనపించడం లేదు

కోఆపరేటివ్ సొసైటీస్ రిజిస్ట్రార్ శ్రీ జి కుమారస్వామిరెడ్డి కింద నిలిపిన 21 తేదీన శ్రీ ఎన్ నారాయణరెడ్డి జాయింట్ రిజిస్ట్రార్ [వినియోగదారుల శాఖ] ఈ నెల 9 న సూపర్ బజారును దర్శించిన దరిమిలాయే పుద్యోగులు తమ న్యాయసమ్మతమైన హక్కులకోసం సమ్మెకు సిద్ధం కావడం ఎంత గత్యంతరం లేకనో గమనించాల్సి వుంది.

బంజరు సాగుదారులకు పట్టాల సాధనకై రేపే ధర్నా

తిరువూరు తాలూకా కమ్యూనిస్టు సమితి నిర్ణయం

తిరువూరు ఆగస్టు 23

దీర్ఘకాలంగా బంజర్లు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలివ్వాలని అనేక గ్రామాలలో అవస్థిత్వంగా వున్న ఇళ్ళ పలాల సమస్యను పరిష్కరించాలనికోరుతూ ఈ నెల 25 వ తేదిన తిరువూరు తాలూకా ఆఫీసు ఎదుట ధర్నా జరపాలని ఈ నెల 12 న యిక్కడ జరిగిన తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యకర్తలు, సహాయ కార్యదర్శుల విస్తృత సమావేశం నిర్ణయించింది.

సమావేశం తిరువూరులో శ్రీ రామిశెట్టి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. తాలూకాలో అనేక గ్రామాలలో పేదలకు బంజరు పట్టాలు యిచ్చినా వారికి భూములు చూపకపోవడాన్ని సమావేశం ఖండించింది.

సెప్టెంబర్ 4 న హైదరాబాద్‌లో జరుగనున్న హరిజన గిరిజన హక్కుల పరిరక్షణ మహాసభకు తాలూకా నుండి హరిజన వర్గాల ప్రతినిధులను పంపించాలని సమావేశం నిర్ణయించింది.

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ దొండపాటి వెంకయ్య మృతికి సమావేశం ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. గత నెల 23 న చిన్నకోగిలాలో భూస్వాముల అమానుష దాడికిగురై మరణించిన పద్దుల సుబ్బారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ హరిజన బంజరు సాగుదార్లకు రక్షణ కల్పించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని సమావేశం డిమాండ్ చేసింది

సమావేశానికి జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ జె ఎస్ ఆర్ ఆంజనేయశాస్త్రి హాజరై ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై వివరించి యిచ్చారు. సహాయ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు రాష్ట్ర సమితి నిర్ణయాలను, పేదప్రజల హక్కుల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాన్ని వివరించారు, [వి. వి.]

రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికార్ల సమావేశం

విజయవాడ, ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ అధికార్ల వార్షిక సమావేశం ఎలమంచిలిలో యిటీవల జరిగినది. శ్రీ ఎన్. ఆంజనేయులు నాయుడు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కాంట్రాక్టర్ శ్రీ టి ఎన్ ఆర్ రావు పాల్గొని ప్రసంగ ప్రారంభించారు

వ్యవసాయశాఖ అధికారులు సర్వీసు నిబంధనలు క్రమబద్ధంగా అమలు పరచవలసిందిగాను ప్రమోషన్లు వరిధిని పెంచవలసినదిగానూ కోరుతూ ఈ సభలో తీర్మానించింది. ప్రమోషన్లలో జరిగే లోపాలను పరిష్కరించుతూ అసిస్టెంట్లకు ఇచ్చే అలవెన్సును పెంచవలసిన కోరుతూ ఈ సభలో తీర్మానించారు

శ్రీ టి. ఎన్. ఆర్ రావు ఉచిత రీతిని సమాధానం చెప్పి ఉద్యోగుల సమస్యలను సానుభూతితో పరిశీలించగలమని చెప్పారు.

శ్రీ టి వెంకటరామారెడ్డి వందన సమర్పణ చేశారు. వైస్ చైర్మన్‌గా శ్రీ ఎన్. ఆంజనేయులు నాయుడు అధ్యక్షులుగా శ్రీ టి వెంకటరామారెడ్డి, కార్యదర్శిగా శ్రీ జి ఎస్. రామశర్మలు ఎన్నికైనారు 600 మంది ప్రతినిధులు వివిధ జిల్లాలనుండి ఈ సభలో పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు ఉద్యోగుల సేవ

విజయవాడ, ఆగస్టు 23

స్థానిక శ్రీ దుర్గాపరమేశ్వరి మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలులోని వెనకబడిన తరగతుల, కులాలకు చెందిన పిల్లలకు కెనరా బ్యాంకు ఉద్యోగుల నిధినుండి పుస్తకాలు, పలకలు, పెన్సిళ్లు విన్న వంచిపెట్టారు.

కెనరా బ్యాంకు ఉద్యోగులు స్వచ్ఛందంగా నెలకు ఒకరూపాయి చొప్పున వసూలు చేసి ఇవి ఏర్పాటు చేస్తారు. ఈనిధిని వంపవేస కార్యకలాపాలకువినియోగిస్తారు. పట్టణ స్పెషల్ ఆఫీసర్ శ్రీ యస్ లక్ష్మీనారాయణ పిల్లలకు పుస్తకాలు పంచిపెట్టారు కెనరా బ్యాంకు డివిజనల్ మానేజర్ శ్రీ కె. ఆర్. నాథాందన్ సభకు అధ్యక్షత వహించారు. శ్రీమతి డి. మణి స్వాగతం చెప్పారు శ్రీమతి లలిత కుమారి వందన సమర్పణ చేశారు.

ఏటా రాష్ట్రంలో 21 లక్షల హెక్టార్ మీటర్ల భూగర్భ జల వనరు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, ఆగస్టు 23

రాష్ట్రంలో నికర వార్షిక భూగర్భజల వనరులు 21 లక్షల హెక్టార్ మీటర్ల మేరకు ఉన్నాయని కేంద్ర భూగర్భ జల బోర్డు ప్రప్రథమంగా అధ్యయనం జరిపి అంచనా వేసింది.

బోర్డు ప్రతినిధి ఒకరు అసోసియేటెడ్ న్యూస్ సర్వీసుకు నేడు పై విషయం తెలిపారు.

వీటి పాడుదల, పారిశ్రామిక, మున్సిపల్ ప్రయోజనాలకు, ప్రస్తుతం దాదాపు 9 లక్షల హెక్టార్ మీటర్ల భూగర్భ వనరులు మాత్రమే వినియోగించడం జరుగుతున్నదని అంచనా వేయడం జరిగింది అయన పేర్కొన్నారు దీని ప్రాతిపదికపై వేదాదాపు 12 లక్షల హెక్టార్ల మీటర్ల మేరకు ఈ వనరుల అభివృద్ధికి మరిన్ని అవకాశాలు వున్నాయని అంచనా వేయబడిందన్నారు.

5 వ ప్రణాళిక కార్యక్రమం క్రింద సమగ్ర భూగర్భ జల వనరుల సర్వేలను, భూ భౌతిక సర్వేలను, భూగర్భ జల అన్వేషణలను, జల సమతూక అధ్యయనాలను, తదితర కార్యక్రమాలను, కొనసాగించాలని బోర్డు పేర్కొంది.

సమగ్రదూరదృష్టి సర్వేల క్రింద నిరంతరంగా రాష్ట్రంలో దుర్భిక్షానికి గురైన ప్రాంతాన్ని తీసుకురావడానికిగాను 29 7 10 తదనంతరం కిలో మీటర్ల ప్రాంతం లక్ష్యంగా నిర్దేశించబడింది. ఈ ప్రణాళిక కాలం మొదటి మూడు సంవత్సరాలలో ఈ సర్వేల క్రింద దాదాపు 15 225 తదనంతరం కిలో మీటర్ల ప్రాంతాన్ని తీసుకురావడం జరిగింది.

అదిలాబాద్ కరీంనగర్, వరంగల్ జిల్లా ప్రాంతాలన్నీ గోదావరీలోయలోనిగోండ్వానా పార్శ్వవన్నలలో నుంచివీటి కార్యక్రమం కొనసాగుతూనేవుంటుంది అయన తెలిపారు.

తెలుగు ఆయింట్‌మెంట్ బి-టెక్స్

తామర, దురద, కురుపులకు

బి-టెక్స్ కంపెనీ

ఘంటశాల గ్రామ పంచాయతి కార్యాలయము

టెండరు నోటీసు

ఆర్ ఓ. సి నెం. 150/77-ఎ ది. 20.8.77

దిని తాలూకా పుంటాల గ్రామ పంచాయతి తాలూకు యీ దిగువ పదహారింటి పనులు చేయుటకుగాను ది 6 9 1977వ తేదీ సాయంత్రం గం॥ 4.00 ల వరకు పంచాయతీ కార్యనిర్వహణాధికారి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని వీలు వేసిన పెండర్లు తీసుకొనవలెను అదేరోజు సాయంత్రం గం॥ 4 30 లకు హాజరైన పెండరుదార్ల సమక్షములో తెరువబడును పెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయము నందు చేయు వేళలందు తెలుసుకొని వచ్చునను.

క్రమ సంఖ్య	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	డిపాజిటు చెల్లించవలసిన రూపాయలు రొమ్ము
1.	రామాలయంవీధి మరమ్మతు	రు. 3700 00	రు. 185 00
2	పుంటయ్యగారివీధి మరమ్మతు	4600 00	230 00
3.	మహమ్మదీయులవీధి మరమ్మతు	2400 00	120.00
4	గొర్రెపాటివారి వీధి మరమ్మతు	2150 00	110 00
5	సిద్ధాంతిగారి వీధి మరమ్మతు	2450 00	125 00
6	కంబాల వీధి మరమ్మతు	3600 00	180 00
7.	శ్రీ వి. రంగారావు ఇంటి నుండి సినిమా హాలురోడ్డువరకు ఇండివారివీధి మరమ్మతు	5000 00	250 00
8.	క్రిష్టియన్ పేట రోడ్డు మరమ్మతు	4800.00	240.00
9	బోయిల వీధి మరమ్మతు	2400.00	120 00
10	సంకంవారి వీధి మరమ్మతు	2950 00	150 00
11	హనుమన్నగారి వీధి మరమ్మతు	4000 00	200 00
12	సిద్ధయ్యగారి సందు మరమ్మతు	4000 00	200 00
13.	వసంతవలో పోతన ఆంజనేయులు-గారింటిముందు వీధి మరమ్మతు	2700 00	130 50
14	అళ్ళ వెంకమ్మ చెరువు ఉత్తరపు కట్టపై రర్వీసురోడ్డు వేయుట.	3160 00	160 00

(సం) యం. వి. రంగయ్య
కార్యనిర్వహణాధికారి.

మునిసిపల్ ఆఫీసు, రాజమండ్రి

టెండరు ప్రకటన

ఇంజనీరింగు విభాగము

ఆర్. ఒ. సి. నెం. ఇ 4-11177/77 ది 6-8 77

ఈ దిగువ పదహారింటిని పనులను నిర్వహించుటకుగాను వీలు వేసిన పెండర్లు మునిసిపల్ కమిషనరుగారిచే గాని లేక వారిచే అధికారము పొందిన వారిచేగాని ది 12.9 77 తేదీన సాయంత్రము గం॥ 4 00 వరకు పురపాలక సంఘ కార్యాలయములో స్వీకరించబడును తిరిగి అదేరోజున సాయంత్రము గం॥ 4 30 కలకు అక్కడ హాజరయిన పెండరుదార్ల లేక వారి ఎజంట్ల సమక్షమున తెరువబడును.

పెండరు పారములు వగైరా వలయువారు ది 8-9 77 వ తేదీ నుండి 9-9-77 వ తేదీవరకు పురపాలకసంఘ ఇంజనీరు వారి కార్యాలయము నుండి ఆఫీసు పనివేళలో పెండరు పారములు వగైరా వలయువారు దిగువ పదహారింటిని ప్రకారము పిర్జీత దస్తుములు పురపాలక సంఘ ఖజాన

ఫిజోతో భవిష్యత్తులో చర్చలుజరపనని శిమొర్రార్జీ

పిల్లాంగ్, ఆగస్టు 22

లండన్‌లో ప్రవాస తీవ్రవాదం గడువుతున్న తిరుగుబాటు నాగనాయకుడు జడ్ ఎ. ఫిజో భారతీయ పౌరుడిగా ప్రకటించు కోనట్లయితే భవిష్యత్తులో ఆయన్ని కలవనుకోనని ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ ప్రకటించారు.

పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ యిప్పటికే ఆయన్ని ఒక సారి కలవనుకున్నానని, తిరిగి ఆయన్ని కలవనుకోవడం లేదని చెప్పాను. కలవనుకోవటంవల్ల ఉపయోగమేమి వుంటుంది అని ఆయనన్నాడు.

ఫిజో తాజా వైఖరి ప్రశ్నించగా "ఏమీ వైఖరి? ఆ వైఖరి లండన్‌లోనే, కోహిమా రావలసిందిగా ఆయన్ని అడిగాను" అని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

ప్రస్తుతం నాగాలాండ్‌లో శాంతి, భద్రతకు ప్రమాదమేమీలేదని చెప్పాడు. అటువంటి పరిస్థితి ఏర్పడితే దానిని యెదుర్కొనే స్థితిలోనే వున్నామని, భయపడనని అన్నాడు. ఈ రోజు అనేకమంది నాగా నాయకులు తమను కలవనుకున్నారని, వారంతా నాగాలాండ్‌లో శాంతిని కాపాడుతున్నారని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

నాగాలాండ్‌లో రాష్ట్రపతిపాలన కొనసాగింపుకు తాను అనుకూలం కాదన్నారు ఎన్నికల నమయంలో శాంతిభద్రతలు కలుగుతుందని భావించడంలేదన్నారు.

అస్సాంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా తీర్పును కోల్పోయిందని నేంద్రమంత్రివర్గసమావేశంలో శ్రీ జార్జి ఫెర్నాండెజ్ అన్నారుగదా అని విలేకరి ప్రశ్నించగా అది శ్రీ ఫెర్నాండెజ్ అభిప్రాయం నా మంత్రులకు నా కన్నా ఎక్కువగా మాట్లాడే స్వేచ్ఛవున్నది" అని శ్రీ దేశాయ్ అన్నారు.

సెప్టెంబరు 22 న డివాండ్ల దినం

శ్రీ కులకర్ణి వెల్లడి

మద్రాసు, ఆగస్టు 22

దేశ వ్యాప్తంగా రైల్వే కార్మికులు సెప్టెంబరు 22 న డిమాండ్ దినాన్ని పాటించనున్నారని భారత రైల్వే ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. హెచ్. కులకర్ణి నేడిక్కడ తెలియజేశారు.

రైల్వే ఎంప్లాయీస్ బోనస్, డి. ఎ. సూత్రం నవరించాలని, ప్రతి రైల్వే కార్మికుని కుటుంబంలోని ఒక వ్యక్తికి ఉద్యోగం కల్పించడం తదితర డిమాండ్లపై ఈ కోర్కెల దినాన్ని పాటించడం జరుగుతుందని అన్నారు.

రైల్వే ఎంప్లాయీస్ డిమాండ్లపై పంపిణీ ప్రారంభించబోయే రైల్వే పాసుల యంత్రాంగం ఆలోచన 10 లోగా ఎలాంటి చర్యలు తీసుకోవట్లయితే భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించటానికి జాతీయ సమాన్య కార్యవర్గం 10 న ఢిల్లీలో సమావేశమౌతుందని అన్నారు.

ఇటీవల పాట్నాలో జరిగిన జాతీయ సమాన్య జనరల్ కౌన్సిల్ సమావేశం పై మేరకు నిర్ణయం తీసుకున్నదో నన్నారు. జాతీయ సమాన్య ఉన్నతాధికార నిర్వర్గం రైల్వేమంత్రిని కలవనుకోవాలని, డిమాండ్లను జాగ్రత్తగా పరిశీలించి త్వరలో సంప్రదింపులు జరిపామని, రైల్వే మంత్రి హామీ ఇచ్చారని అన్నారు.

బోనస్, పని గంటల తగ్గింపు తదితర కోర్కెలను రైల్వేమంత్రి దృష్టికి తెస్తేందుకు సెప్టెంబరు 22 న అన్ని జోనల్ కార్యాలయాల ముందు ప్రదర్శనలు జరపాలని నిర్ణయించామని అన్నారు.

8 1/3 శాతం బోనసను పునరుద్ధరిస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైల్వే కార్మికులకు వర్తింప చేయకపోవడం జరిగిన పొరపాటుగా వ్యవహరించడమే నని చెప్పారు. బాయిదాపడిన వేతనాల సమస్యను త్వరలోనే పరిష్కరించాలని నిర్ణయించినట్లు రైల్వే ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. హెచ్. కులకర్ణి నేడిక్కడ తెలియజేశారు.

రైల్వే ఎంప్లాయీస్ ఫెడరేషన్ సమావేశం ఆదివారం జరిగిన సభలో మహార్జి కార్యదీక్షను, విశాఖపట్నంను కొత్త రాయితీయుతుడు శ్రీ వెంకటాచలం, శ్రీ వెంకటరెడ్డి సంఘాధ్యక్షులు శ్రీ పిల్లి ప్రకాశరావు శ్రీ అడ్డూరి వీరభద్రరావు, శ్రీ కొప్పిశెట్టి సూర్యనారాయణ శ్రీ కె. వెంకటరావు, శ్రీ ఎస్ సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు

మురికివీధులనున్న సాంబమూర్తి నగరాన్ని అభివృద్ధి పరచి పారశాల నుంచి వీటి సౌకర్యం కలగజేయాలని సుమారు పార్టీని కోరారు.

ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో పోటీల విజేతలు కాంపస్, ఎం. డి. ప్రసాదరావులకు కమిటీ అధ్యక్షులు శ్రీ పిల్లి ప్రకాశరావు బహుమతి ప్రదానం చేశారు

కార్యదర్శి శ్రీ పిలి ఉదయ భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

మల్లం గ్రామ పంచాయతీ పన్నులు పూర్తిగావసూలు

పిఠాపురం మండలంలో మల్లం గ్రామ పంచాయితీలో ఆగస్టు 15 నాటికి పన్నులు పూర్తిగా వసూలు చేయబడినట్లు సర్పంచ్ శ్రీ కొండలరావు తెలిపారు.

ఉపాధి కల్పనలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీల పాత్ర

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, ఆగస్టు 23

1977 మే లో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలు 25 553 పేర్లను నమోదు చేసుకున్నాయి కాగా, ఇంతకుముందు నెలలో 24 367 పేరు, గత సంవత్సరం అదే నెలలో 27,140 పేర్లు నమోదు చేసుకున్నాయి.

ఆ నెలలో 4.571 మంది అభ్యర్థులకు ఉపాధి కల్పించగా ఇంతకుముందు నెలలో 5846 మందికి గత సంవత్సరం అదే నెలలో 3620 మందికి ఉపాధి కల్పించాయి

ఆనెలలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలకు 6 359 పోలీసు గుర్తించి తెలియచేయబడ్డాయి. కాగా ఇంతవరకు ముందు నెలలో 5 747 పోలీసు గత సంవత్సరం అదేనెలలో 5,804 పోలీసు తెలియచేయబడ్డాయి.

ఈ పోలీసుకు 3 378 మహిళలతో సహా 35 558 మంది అభ్యర్థులు ప్రతిపాదించబడ్డారు. ఇంతకుముందు నెలలో 28 618 మంది అభ్యర్థులు గత సంవత్సరం అదే నెలలో 27 550 మంది అభ్యర్థులు ప్రతిపాదించబడ్డారు.

ఆ నెలలో ప్రమోషన్ రంగంలోని 137 మంది యజమానులు ప్రభుత్వ రంగంలోని 982 మంది యజమానులు రాష్ట్రంలోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీల సేవలను వినియోగించుకున్నారు ఇంతకు ముందు నెలలో వరుసగా 168 మంది, 1142 మంది యజమానులు, గత సంవత్సరం అదే నెలలో వరుసగా 156 1031 మంది యజమానులు వినియోగించుకున్నారు.

స్మగ్లింగ్ అరికట్టేందుకు తిరిగి ప్రివెంటివ్ డిటెన్షన్

కేంద్రం యోచిస్తున్నట్లు అధికారవర్గాల వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 22

స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు గట్టిదర్యాప్తు తీసుకోవాలని నిర్ణయించి, నిర్బంధ నిరోధక చట్టం క్రింద ప్రివెంటివ్ డిటెన్షన్ పురుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు అధికారవర్గాలు తెలియజేస్తున్నాయి.

కొంతకాలంగా స్మగ్లింగ్ కార్యకలాపాలు పెరుగుతున్నట్లు కనిపిస్తోందని ఆ వర్గాలు తెలియజేశాయి. స్మగ్లింగ్ నిరోధక చట్టం క్రింద అరెస్టు చేయబడిన 2 వేల మంది వ్యక్తులను, వారు తిరిగి అట్టి కార్యకలాపాలకు పూనుకోవడే అవకాశంతో అత్యవసర పరిస్థితి అనంతరం ప్రభుత్వం విడుదల చేసింది. వంటి వ్యతిరేక కార్యకలాపాలనుండి దూరంగా వుంటామని వారిలో 200 మంది వాగ్దానం చేసినా అత్యధిక సంఖ్యాకులు స్మగ్లింగ్ కార్యకలాపాలను తిరిగి కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఈ కార్యకలాపాలను పరిశీలిస్తున్న ఆర్థికశాఖ మంత్రిత్వశాఖ మంత్రివర్గ ఆమోదానికి ఒక నివేదిక సిద్ధంచేసి వ్రాసే ప్రతిపెట్టింది. అత్యవసరపరిస్థితి రద్దు తర్వాత, స్మగ్లర్లకు కొంత కాలం అవకాశం యిచ్చినా తిరిగి ప్రివెంటివ్ డిటెన్షన్లను పూనుకోవడం మినహా ప్రభుత్వానికి మరో మార్గం లేకుండా పోయింది.

నూతన వ్యూహంలో, స్మగ్లర్లపై టూ, బిలిమార్గాలలో తీవ్ర తర్యణ తీసుకోవలసుంది,

బొంబాయిలో స్మగ్లింగ్ వ్యతిరేకదర్యాప్తు తీసుకుంటున్న కస్టమ్స్ అధికారులతో ఆర్థిక శాఖసేవల మంత్రి శ్రీ సతీష్‌చంద్ర ఆగస్టు 24 న సమావేశం జరుపుతారు,

స్మగ్లర్లు తిరిగి రాజస్థాన్‌లో ఎడారులు, అరేబియా సముద్ర మార్గాలను తిరిగి తెరవాలని ప్రయత్నిస్తున్నట్లు ఆర్థికమంత్రిత్వశాఖకు అందించిన వివేదికలద్వారా తెలుస్తోంది రాజస్థాన్ ఎడారిద్వారా పాకిస్తాన్, యూఏఈకు నల్లమందు దొంగ రవాణా చేస్తారు ఈ మార్గంలోంచా కొన్ని అరిద్రవ్యాలు కూడా భారత్‌కు స్మగుల్ చేస్తున్నారు

అత్యవసర పరిస్థితిలో కాపీ పోసా పెట్టిన 12 ఎక్రింద డిటైన్ చేయబడిన 2500 మంది స్మగ్లర్లను, అత్యవసరపరిస్థితి రద్దుతో గిరింగాడ్ నేడు తెలిపారు.

జీవితావసర వస్తువుల ధరలు పెరగకుండా చర్యలు

రణదివే విజ్ఞప్తి

కలకత్తా ఆగస్టు 23

నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరగకుండా లక్షణమే వ్యయాలు తీసుకోవాలని, ధరల పెరుగుదలకు కారణమయిన అర్థిక, ఎగుమతి విధానాలను మార్చవలసిందిగా సి ఐ టి యు అధ్యక్షులు శ్రీ వి. టి రణదివే కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నాలుగు రోజులపాటు యిక్కడ జరిగిన సి. ఐ. టి. యు జనరల్ కౌన్సిల్ సమావేశం ముగింపు సందర్భంగా ఆయనప్రసంగిస్తూ కేంద్ర ఆహార ధాన్యాలు, యితర నిత్యావసర వస్తువుల బోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా పట్టణ, గ్రామ ప్రాంతాలలో ఒకేవిధమయిన ధరకు సామాన్య ప్రజానీకానికి అందుబాటులో వుండేలట్లు చూడాలని ఆయన కోరాడు.

కేంద్ర ప్రభుత్వం బోనస్ పురుద్ధరించనందుకు హర్షం వెలిబుచ్చారు. మీసాను, 42వ రాజ్యాంగ సవరణను రద్దు చేయనందుకు ఆయన విమర్శించారు. ప్రభుత్వం వాటిని వెంటనే రద్దు చేయకపోతే కార్మిక వర్గం ఆందోళనకు దిగక తప్పదని ఆయన తెలియచేశారు

పారిస్, ఆగస్టు 22

అణు పేలుడు నిర్వహణకు దక్షిణాఫ్రికా సన్నద్ధమవుతున్నదనే సమాచారం పాస్ పద్ధ వున్నదని విదేశాంగ మంత్రి లూయిస్ గిరింగాడ్ నేడు తెలిపారు.

విద్యుత్ వినిమయదార్ల ఇబ్బందుల తొలగింపుకు ప్రతిపాదనలు

విద్యుత్ మంత్రి శ్రీ రాజారాం వివరణ

హైదరాబాద్, ఆగస్టు 22

రాష్ట్ర ప్రభుత్వ సూచనపై వ్యవసాయదారులతోసహా విద్యుత్శక్తి వినియయదారుల ఇబ్బందులను తొలగించే ఉద్యమంతో కొన్ని ప్రధాన మార్పులు ప్రవేశపెట్టే విషయాన్ని విద్యుత్ బోర్డు పరిశీలిస్తున్నదని రాష్ట్రవిద్యుత్ మంత్రి శ్రీ రాజారాం నేడిక్కడ విలేకరులకు తెలిపారు.

వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు లేకుండా చేసే పద్ధతి మొదటిదని ఆయన అన్నారు. ఈ పద్ధతి పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లలో అమలులో వుందని తెలిపారు,

ఈపద్ధతిక్రింద వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు వుండవు కాని బాటి హార్స్‌పవర్ ప్రాతిపదికపై సంవత్సరానికి ఛార్జి వసూలు చేస్తారు ఈ పద్ధతి ప్రత్యేక సెట్టింపువల్ల మీటర్ కాలిపోవడం, విద్యుచ్ఛక్తి దొంగతనంవంటి ఇబ్బందులను నివారించ వచ్చునన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు

ఈ పద్ధతివల్ల విద్యుచ్ఛక్తి ఛార్జీలను సంవత్సరానికి ఒకే వర్గీయంగాని, రెండు దాయిదాలతోగాని చెల్లించడానికి వ్యవసాయదారులకు వీలుకలుగుతుందన్నారు.

రెండవ ప్రతిపాదన గ్రామాలలోవిద్యుత్ కనెక్షన్ల నిర్వహణకు సంబంధించినది ఇప్పుడు మూడు నాలుగు గ్రామాలకు ఫ్యూజులు పోవడం, అటువంటి యితర లోపాలను ఒక హెల్పర్ చూస్తున్నాడు కొత్త పద్ధతి ప్రకారం ప్రతి గ్రామంలోను ఒక విద్యావంతుని ఎన్నికచేసి, అతనికి విద్యుత్ కనెక్షన్ల నిర్వహణలో మూడునెలల పాటు శిక్షణ యిస్తారు. ఆ గ్రామ విద్యుత్ కనెక్షన్ల బాధ్యత అతనికి అప్పగిస్తారు.

వాగను వర్కుషాపు ఉద్యోగ నియామకంపై తీవ్రవిమర్శ

దక్షిణమధ్య రైల్వే వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్లచే

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ ఆగస్టు 22

విజయవాడ వాగన్ వర్కుషాపులో కాబోవర్ లేబరుగా పనిచేస్తున్న వారిని కాస్త్రీకరించాలని దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వర్కుషాపులో రెగ్యులర్ వర్కుమెన్‌గా రిక్రూట్ చేసుకొనటానికి ఒక ఐ ఎ ఉత్తీర్ణులయిన వారిని దరఖాస్తు పెట్టుకోవలసిందిగా ప్రకటన చేశారు. సుమారు 400 పోస్టులకు వేలకొద్దీ దరఖాస్తులు వచ్చాయి. కాగా కేవలం కూడా ప్రకటన చేశారు. అయితే గత మూడు, నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న 16 మందిని తొలగించారు. ఇలా తొలగించిన వారిని వెంటనే చేర్చుకొనాలని ఆయన డిమాండ్ చేశారు అనుభవంగల వారిని తొలగించటం, వారికి ఎలాంటి ప్రత్యేక కల్పించక పోవటాన్ని ఆయన విశదంగా విమర్శించారు.

రిక్రూట్‌మెంట్ సందర్భంగా నిస్తుతంగని చేస్తున్న చేరికను తొలగించడమేగాక 16 మందిని ముందుగా రెగ్యులర్ లేబర్‌గా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

రిక్రూట్‌మెంట్ సందర్భంగా స్థానికులకు ప్రాధాన్యత యివ్వాలని డిమాండ్ చేశారు. తమ ప్రాంతంలో పెద్ద ప్రాజెక్టు వచ్చినందుకు వారుఎన్నో ఆశలతో వున్నారని వారికి ప్రాధాన్యత యివ్వడం న్యాయమని ఆయన పేర్కొన్నారు,

క్యాజువల్ లేబరువల్ల రైల్వే అధికార్లు అమలపరిస్తున్న అమానవీయ విధానాన్ని ఆయన ఖండించారు. 120 రోజులు భర్తీగాకుండా బ్రేకే చూపిస్తూ సంవత్సరాల తరబడి క్యాజువల్ కార్మికులచే పని చేయించి కుటుంబాన్నారని ఆయన విమర్శించారు, మియాభాయి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 120 రోజులు విరామకుండా పనిచేసిన వారికి స్కేల్స్ యివ్వవలసి వుంటుందని, దీనిని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు, అధికారుల ఇన్‌స్పెక్షన్ కుటుంబ అవసరాలు తీర్చేవారికి మాత్రమే మస్తరు వుంటుందని తెలిపారు, ఇది అనీతిని పెంచుతున్నదని విమర్శించారు,

వాగన్ వర్కుషాపు ఉద్యోగాల నియామకంలో వర్గ నిబద్ధతలను అవలంబించాలని కోరుతూ ఐక్య ప్రత్యక్ష కార్యాచరణను ప్రారంభించవలసి వుంటుందని ఆయన స్పష్టంచేశారు.

బ్యాంక్ ఉద్యోగుల ప్రదర్శనలు

విజయవాడ, ఆగస్టు 22

కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సంఘీభావంగా విజయవాడ బ్యాంకు ఎంప్లాయీస్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సెంట్రల్ బ్యాంకుఎదుట ప్రదర్శనలు జరిగాయి.

ప్రదర్శనలు మధ్యాహ్నం 12 గంటలకు, రెండు గంటలకు, సాయంత్రం గం. 5-30 కు జరిగాయి.

జాత్యహంకార ప్రభుత్వాలనుఅంతం చేస్తేనే దక్షిణాఫ్రికాలో శాంతి సాధ్యం

జాతి వివక్ష వ్యతిరేక సదస్సుకు సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నెవ్ సందేశం

మాస్కో, ఆగస్టు 22

దక్షిణాఫ్రికాలో జాత్యహంకార ప్రభుత్వాలను అంతం చేయడం ద్వారానే అక్కడ శాంతి, భద్రతలు నెలకొంటాయని సోవియట్ అధ్యక్షుడు లియోనిడ్ బ్రెజ్నెవ్ నేడు చెప్పారు.

నైగీరియాలోని లాగోస్‌లో జాతి వివక్షకు వ్యతిరేకంగా కార్యక్రమాన్ని రూపొందించేందుకై జరగనున్న మహాసభకు పంపిన సందేశంలో జాత్యహంకార ప్రభుత్వాలకు వ్యక్తి చెప్పవలసిన అవసరత కలదని, అని దక్షిణాఫ్రికాలో వున్నంత కాలం అక్కడ శాంతి స్థాపనకు, అంతర్జాతీయ స్నేహ వాతావరణాన్ని అభివృద్ధి పరచేందుకు అడ్డంకులు కలుగుతూనే వుంటాయని సందేశం చేరుడు

దక్షిణాఫ్రికా, రొడీషియాల్లో జాత్యహంకార ప్రభుత్వాలు అనుసరిస్తున్న హింసా పూరితధోరణిని సోవియట్ ప్రజలు తీవ్రంగా ఖండిస్తూ ఆ ప్రభుత్వాలను వేడుకవలసిందిగా కోరుతున్నారని సోవియట్ వార్తాసంస్థ బ్రెజ్నెవ్ సందేశాన్ని ఉటంకిస్తూ తెలియచేసింది.

శ్రీ అరవిందరెడ్డికి వీడ్కోలు

హైదరాబాద్, ఆగస్టు 23

ఆంధ్రబ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. అరవిందరెడ్డి బ్యాంకింగ్ రంగం సందర్శించిన వివిధ అంశాలలో 10 వారాలపాటు శిక్షణపొందే నిమిత్తం అమెరికా వెళుతున్న సందర్భంగా ఆయనకు ఈ నెల 17 న ఇక్కడ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు.

ఆంధ్ర బ్యాంకు కేంద్ర కార్యాలయం ఫీల్డ్ ఆఫీసర్ అధికారుల అంధనగరాలలోని ఆంధ్ర బ్యాంకు ప్రాంతీయ మేనేజర్లు ఈ సభను ఏర్పాటు చేశారు శ్రీఅరవిందరెడ్డికి ఆయన సహధర్మచారిణి, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు వేశారు.

బ్యాంకు జనరల్ మేనేజరు కె. శి. కె మూర్తి, డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ డి ఎస్. కర్మ ప్రభృతులు శ్రీఅరవిందరెడ్డి అమెరికా పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ప్రసంగించారు

ఎ. ఆర్. ఓ. శ్రీ కె. వి, భాస్కరరావు వందన సమర్పణ చేశారు. అనంతరం విందు జరిగింది.

పాలకొల్లు మునిసిపల్ కమిషనరుకు వీడ్కోలు

పాలకొల్లు, ఆగస్టు 23

పాలకొల్లు మునిసిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసరు శ్రీ గోపాల్ వట్నాయక్ ప్రమోషనుపై బదిలీ అయిన సందర్భంగా ఆయనకు వీడ్కోలు యివ్వేందుకు, ఆయన స్థానంలో వచ్చిన శ్రీ ఏ. హెచ్. సత్యనారాయణసింగ్‌కు స్వాగతం చెప్పేందుకు స్థానిక వాణిజ్య పారిశ్రామికమండలివారు ఈ నెల 14 వ సభ ఏర్పాటు చేశారు.

అల్పాహారవిందుకు పట్టణంలోని ప్రముఖుల హాజరయ్యారు. సభకు శ్రీ రేపాక నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు శ్రీయుతులు వి. వెంకట్రామ్ గుప్తా, ఇ. రామారావు, ఎ. నాగేశ్వరరావు వి. వి రాధాకృష్ణగుప్త, పి. హెచ్ సూర్యారావు కె. రామనరసింహులు ప్రసంగించారు.

శ్రీ వి. రామసేం దజర్య వందన సమర్పణ చేశారు,

బిల్లర నూలు వర్తకుల సంఘం వారు కూడా వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు.

ఈ సభకు వర్తక సంఘ అధ్యక్షులు శ్రీ వి, రామకృష్ణ అధ్యక్షత వహించారు గౌరవ కార్యదర్శి శ్రీ వి. హరిశ్చంద్రరావు స్వాగతం చెప్పారు.

శ్రీ గోపాల్ వట్నాయక్ సమాధాన పత్రాన్ని గురించి మాట్లాడారు.

శ్రీ వట్నాయక్, శ్రీ సత్యనారాయణ సింగ్‌లకు ఉచిత రీతిని సమాధానం చెప్పారు.

సంఘ గౌరవ కార్యదర్శి శ్రీ ఆర్. విశ్వనాథం వందన సమర్పణ చేశారు.

మంగళగిరిలో చేనేత కార్మికుల పికెటింగ్

మంగళగిరి, ఆగస్టు22

తెనాలి మల్లాన్ బ్లాకునుంచి వచ్చిన చేనేత కార్మికులు మంగళగిరి డిప్యూటీ తహశీల్దారు ఆఫీసుముందు నేడు మూడవరోజు పికెటింగ్ చేశారు.

ఈ సందర్భంగా పోలీసులు 19 మందిని కస్టడీలోకి తీసుకుని సాయంత్రం 4 గంటలకు వదిలివేశారు.

ఈ పికెటింగ్ కార్యక్రమానికి మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యాన గల కార్మిక సంఘం నాయకత్వం వహించింది.

చంద్రశేఖర్ వ్యతిరేక నినాదాలతో రాజ్‌నారాయణ్‌కు స్వాగతం

భువనేశ్వర్‌లో

భువనేశ్వర్, ఆగస్టు 22

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ రాజ్ నారాయణ్, జనతాపార్టీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మలు నేడు ఢిల్లీ నుండి ఇక్కడకు వచ్చిన సందర్భంగా పెద్ద సంఖ్యలో జనతా పార్టీ సభ్యులు, మద్దతుదారులు, ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీశతపథి, పార్టీ అధ్యక్షుడు శ్రీ దుర్గాశంకర్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారికి స్వాగతం పలికారు.

ఒరిస్సా పార్టీ యూనిట్ పునర్వ్యవస్థీకరణపై అంతర్గతంగా చర్చించేందుకు శ్రీ నందినీశతపథి, శ్రీమతి లక్ష్మీకాంతమ్మలు నేడు ఢిల్లీ నుండి ఇక్కడకు వచ్చినట్లు తెలుస్తోంది. ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీశతపథి, పార్టీ అధ్యక్షుడు శ్రీ దుర్గాశంకర్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారికి స్వాగతం పలికారు.

బేషరతుగా రాజకీయ ఖైదీల విడుదలకై డిమాండ్

జాతీయ పౌరహక్కుల సదస్సు తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

దేశంలోని రాజకీయ ఖైదీలందరినీ వెంటనే బేషరతుగా విడుదల చెయ్యవలసిందిగా రాజకీయ ఖైదీలు, పౌర హక్కులు జాతీయ సదస్సు డిమాండ్ చేసింది.

ఏరిలో సత్యజిత్ రాయ్, మిథోలా, పాల్ పైనికలు, యితరులు వీరిలో అనేక మంది రాజకీయ ఖైదీలుగా గుర్తింపబడకుండా, వెనుకబడిన వరిగజేయబడుతున్న వారు కూడా వున్నారు.

విన్న యిక్కడ ముగిసిన సదస్సు పై తీర్మానం చేసింది పౌర హక్కులు, ప్రజాతంత్ర హక్కుల పరిరక్షణ యూనియన్ ఏర్పాటుచేసిన యీ సదస్సుకుదేశంలో వివిధ రాష్ట్రాలలోని సుమారు 50 పౌర హక్కుల సంఘాలనుండి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

నేడు యిక్కడ పత్రికా గోష్ఠిలో సుప్రీం కోర్టుబార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ గోవింద ముఖోటీ సదస్సు తీర్మానాలను విడుదల చేశారు వివిధ రాష్ట్రాలలో యిప్పటికి 3 584 మంది రాజకీయ ఖైదీలు వున్నారని, అధిక సంఖ్యాకులు 1100 మంది బిహార్‌లోను, పశ్చిమ బెంగాల్‌లో 720 మంది, మహారాష్ట్రలో ఒకే ఖైదీ వున్నారని చెప్పారు.

జనతా ప్రభుత్వంపౌరహక్కు వేదికకుండి అధికారంలోకి వచ్చి బహుమాసాలు అయినా, కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిర్బంధ యంత్రాంగాన్ని బద్దలుకొట్టడంలో గణనీయమయిన అభివృద్ధి సాధించలేదని చెప్పారు.

రాజకీయ ఖైదీలందరినీ బేషరతుగా విడుదల చేస్తామని జనతాపార్టీ చేసిన కథనం పూర్తిగా అమలుజరగకుండా నిలిచివుంది.

మీసా చట్టం, డి ఐ ఆర్ చట్టం, 42వ రాజ్యాంగ సవరణల రద్దుకు తక్షణచర్యలు తీసుకోవలసిందిగా కోరింది.

కక్షలోతిత పార్శ్వంకాలుగా జరగకుండాడిన పాగాలాండు, మిజోరం, ఆంధ్రప్రదేశ్, తదితర ప్రదేశాలను రద్దుచేసి ఆ ప్రాంతాలనుండి అన్ని అర్థసైనిక, పోలీసు బ్యాంకులను ఎత్తివేసుకోవలసిందిగా కోరింది.

మంగళగిరి పైలేరియా వ్యాధిపై సర్వేపురంలో సర్వే

నర్సాపురం ఆగస్టు 23

కాకినాడలో పైలేరియా నిరోధన శిక్షణా కేంద్రానికి చెందిన 10 మంది సభ్యులతో బృందం నర్సాపురం గోదావరిజిల్లా నర్సాపురంలో దోమలను పట్టడం, రక్త పరీక్షణ ద్వారా సర్వే చేశారు.

రాత్రి వేళల్లో మురికివీధులలో పర్యటించి ఇళ్ళలో నిద్రపోతున్న వారి రక్తాన్ని ఇళ్ళలో గోడలపై వున్న దోమల్ని పట్టి రక్త పరీక్ష చేశారు.

పట్టణంలో 40 వేల మంది జనాభా వుండగా 4 వేలమంది నుండి రక్తం సేకరించి పరీక్ష చేశారు.

పట్టణంలోని, 5, 8. 9 10 11 వార్డులలో పైలేరియా బాధితులెవరైనా వున్నట్లుపాథిక మిక పరిశీలనలో తేలింది,

డాక్టర్ ఎ. వీరభద్రరావు, పర్యవేక్షణలో ఈ సర్వే జరిగింది.

పూర్తి పరీక్షనమాదారం ఒక వారంతర్వాత ఆయా వ్యక్తులకు తెలియజేయబడుతుందని శ్రీ వీరభద్రరావు తెలిపారు.

రక్తంలోని దోమ బాధి [పైలేరియా] క్రిములను మైక్రోస్కోపు ద్వారా బాలమందికి చూపించారు. ఆడ దోమల ద్వారా ఈ వ్యాధి వస్తుంది. మగ దోమ కేవలం విత్తనంగానే ఉపయోగపడుతుంది. పైలేరియా వ్యాధి కలిగించే ఆడ దోమని "క్యూలెక్స్ ఫాటిగాన్" అని పిలుస్తారు. వీటి మొక్కలు వున్నచోట పెరిగే దోమల్ని "మేన్స్‌నాయిడ్స్" అని పిలుస్తారు. వీటి వలన గుండెపైన చేతులు కాళ్ల వాస్తాయి ఇది ఒక రకమైన బోదవ్యాధి.

నర్సాపురం మున్సిపాలిటీ ఆర్థికస్థోమతు లేక ఈ దోమల్ని కంట్రోలు చేయలేక పోతున్నది కొన్ని నెలల తరబడి అయిలు పట్లడంలేదు. "ఎనాపిలిస్" అనే ఆడ దోమ ద్వారా మలేరియా వ్యాధి వస్తుంది. పైలేరియా క్రిములు కంటిల్లోను, గజ్జల్లోను నిల్వలు కట్టేందువల్ల వృద్ధి చెందుతాయి రక్తంలో ఈ క్రిములు ప్రయాణం చేస్తూ పగ్గివి రక్త నాళాలలో ఇరుక్కుని వుండుటవలన రక్త ప్రవాహం సరిగా లేక బోదకలుగుతుంది, దీనిని ప్రతిమ పరిశీలించడానికి మందులు వున్నాయని, వెక్టర్ పైలేరియా కంట్రోలు ప్రోగ్రాం [ఎన్. ఎస్.సి పి,] వారు వేసిన ఎన్టిమేషన్ సొమ్ములో మూడువంతు స్థానిక మున్సిపాలిటీ భరిస్తే కార్యక్రమం యూనిట్ ఏర్పాటు చేస్తామని డాక్టరు వీరభద్రరావు అన్నారు.

హాకీ శిక్షణ శిబిరంనుండి ముగ్గురు ఆటగాళ్ళ విరమణ

మండీపూర్, ఆగస్టు 22

నాలుగవ ప్రపంచ హాకీకప్ రాంచీలో జరిగే పోటీలలో పాల్గొనవలసిన భారత్‌జట్టు ఎంపిక నిమిత్తం నేడు శ్రీనగరులో శిక్షణా శిబిరం ఏర్పాటు చేశారు.

ఈ శిక్షణ శిబిరానికి 36 మంది ఆటగాళ్ళు హాజరయ్యారు. వీరిలో ముగ్గురు సీనియర్ ఆటగాళ్ళు పాటియాలలో ప్రస్తుతం జరుగుతున్న శిక్షణా శిబిరం నుండి ఉపసంహరించుకున్నారు. ఈ ముగ్గురు ఆటగాళ్ళు హర్జిత్‌సింగ్, బల దేవ్‌సింగ్, వీరేంద్రసింగ్‌లు

ఆసియా ఒలింపిక్, ప్రపంచకప్ ఇతర అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్న యీ ముగ్గురిని నిన్నరాత్రి ప్రకటించిన 36 మంది ఆటగాళ్ళ జాబితాలో చేర్చారు. ఆటగాళ్ళ స్థాయిని అంచనా కట్టేందుకు మూడు రోజులపాటు జరిగిన పరీక్షల అనంతరం యీ జాబితా ప్రకటించబడింది.

ఎంపికచేసినవారిలో అందరూ కొత్తవాళ్లే వున్నారు. వీరు ముగ్గురే పాతవారు. చీఫ్ కాచ్ ఆర్. యస్. జంట్

ప్రకటన

నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జునసాగర్

NU/ES1 D/77-78 D : 5-8-1977

నాగార్జున విశ్వవిద్యాలయం నందు క్రింద తెలిపిన పోస్టులకు విస్తృత పరిధిలో దరఖాస్తులను 1977 సెప్టెంబరు 19 వ తేదీగా రిజిస్ట్రారు గారు చేయవలసిగా ఎంపిరికల్ దరఖాస్తుతోబాటు 10 రూపాయల క్రాస్ చేసిన బ్యాంక్ పోస్టల్ ఆర్డర్ లేక డిమాండ్ డ్రాఫ్టు, నాగార్జున యూనివర్శిటీ రిజిస్ట్రార్, నాగార్జునసాగర్ 522510 (ఎ.పి.) చిరునామాకు పంపాలి.

	పోస్టు	ప్రొఫెసర్లు	రీడర్లు	లెక్చరర్లు
1.	ఎకనామిక్స్	—	2	1
2.	మ్యాథమాటిక్స్	—	2	1
3	జియాలజీ	—	1	1
4	కామర్స్	—	2	2
5.	అర్కియాలజీ	—	1	1
6.	తెలుగు	—	2	2
7.	పిజిక్స్	—	—	1
8	కెమిస్ట్రీ	—	1	—
9.	బాటనీ	—	1	—
10.	జువాలజీ	1	1	—

ఇతర పోస్టులు

1 డిప్యూటీ లైబ్రేరియన్	1
2 ఎడిటర్ టైపిస్ట్	1
3 కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్లు	1
4) అసిస్టెంటు రిజిస్ట్రార్లు	2

పే స్కేలు

ప్రొఫెసర్	రు 1500 60-1800 100 2000
అసోసియేటు	125/2 2 500
రీడర్	రు 1200 50-1300 60 1900
లెక్చరర్	రు. 700 40-1100-50-1600
డిప్యూటీ లైబ్రేరియన్	రు 700-50-1250
ఎడిటర్ టైపిస్ట్	రు 400 40-800 50 950
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్లు	రు 700 50 1 250
అసిస్టెంటు రిజిస్ట్రార్	రు 400 40-800 50 950

అర్హతలు అవసరం :

ఎ) ప్రొఫెసర్లు మరియు రీడర్లు

1 భారతదేశ యూనివర్శిటీ నుండి మాస్టర్స్ డిగ్రీలో పట్టుకలిగి, లేక హై సెకండ్ క్లాసు గాని రావాలి లేదా విదేశీ యూనివర్శిటీ నుండి దానికి సమానమైన అర్హతను ఆ నిబంధనలో కలిగి వుండాలి.

2 డాక్టరేట్ స్థాయిలో రిసెర్చి డిగ్రీ లేక ఆ పబ్లికేషన్ల ఉన్నత ప్రమాణం గల పుస్తకాన్ని క్రాస్ చేయాలి

3 హోదా లేక పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రొఫెసర్ పోస్టులకు 10 సంవత్సరాల అనుభవం రీడర్లకు ఐదు సంవత్సరాల అనుభవం వుండాలి లెయిన్ పోస్టులకు గ్రేడ్ గా రిసెర్చి అనుభవం వుండాలి.

వాంఛనీయం : ఈ క్రింద తెలిపిన స్పెషలైజేషన్లు వాంఛనీయం.

(1) ఎకనామిక్స్ ఒక రీడర్ పోస్టుకి మాథమేటికల్ ఎకనామిక్స్.

(2 మ్యాథమేటిక్స్ :

1. ఒక రీడర్ పోస్టుకు వంక్షనల్ అనాలిసిస్.

2 మరొక పోస్టుకు కాంప్లెక్స్ అనాలిసిస్ లేక అప్లయిడ్ మ్యాథమేటిక్స్.

3. ఇంగ్లీషు: రీడర్ పోస్టుకు బ్రిటిష్ లిటరేచర్ లేక ఇంగ్లీషులో ఇండియన్ రైటింగ్, లేక కామన్ వెల్త్ లిటరేచర్ లేక లిటరరీ క్రిటిసిజమ్

4) తెలుగు : (1) ఒక రీడర్ పోస్టుకు సర్వెంట్ మేనేజ్‌మెంట్, ఇండస్ట్రియల్ రిలేషన్సు వుండాలి.

(2 మరో రీడర్ పోస్టుకు బ్యాంకింగ్, మానిటరీ పాలసీ లేక ఇండస్ట్రియల్ ఎకానమిక్స్

5) అర్కియాలజీ : రీడరు పోస్టుకి బుద్ధజమ్‌కు సంబంధించిన ప్రత్యేక ప్రాధాన్యతతో ఇండియన్ ఆర్ట్ మరియు ఆర్కిటెక్చర్.

6 తెలుగు : (1) రీడరు పోస్టుకి గ్రామాటికల్ థియరీస్ వుండాలి.

(2) మరో రీడరు పోస్టుకి లింగ్విస్టిక్స్ వుండాలి

7) కెమిస్ట్రీ . ఇనార్గానిక్ లేక ఫిజికల్ లేక ఫిజిక్స్ ఆర్గానిక్ కెమిస్ట్రీ.

8 బోటనీ : డెవలప్‌మెంటల్ మార్ఫాలజీ

9 జూలజీ : ప్రొఫెసర్ పోస్టులకు మ్యూనాలజీ రీడర్ పోస్టులకు ఫిజియాలజీ/ఫిషరీస్./రిప్రొడక్షన్/సిటాలజీ

బి) లెక్చరర్లు అవసరం. (1 భారతీయ యూనివర్శిటీలు చెందిన కనీసం ప్రథమ లేదా ద్వితీయ రేంకు మాస్టరు డిగ్రీ లేదా దానికి సమానమైన విదేశీ యూనివర్శిటీ డిగ్రీ

2) రీసెర్చి డిగ్రీ లేదా రీసెర్చి పనిలో మంచి రికార్డు.

వాంఛనీయం 1) తెలుగు 1) ఎం. ఎ. [సంస్కృతం] కోవిదుడు / విద్యా ప్రవీణ/భాషా ప్రవీణ.

2) ఎం ఎ (తెలుగు) గుర్తింపుగల యూనివర్శిటీ నుండి మొదటి లేదా రెండవ తరగతిలో ఉత్తీర్ణులై వుండాలి.

3 తెలుగులో పి.హెచ్ డి. కి ప్రాధాన్యత ఇవ్వబడును

2) అర్కియాలజీ : ఎం ఏ గ్రాడి లేదా న్యూమిస్మాటిక్స్ లేదా ఎర్లీహిస్టరీ అర్కియాలజీ ఎం.ఫిల్ లేదా పి.హెచ్ డి డిగ్రీ లేదా ప్రచురితమైన పరిశోధనా వ్యాసాలు మరియు పిల్డువర్కులో సామర్థ్యం సర్టిఫికెట్.

సి) డిప్యూటీ లైబ్రేరియన్ :

ఎ) ఎం ఎ/ఎం కాం లో ప్రథమ లేదా ద్వితీయ శ్రేణి బి లిబ్. సైన్స్‌లో ప్రథమ లేదా ద్వితీయ శ్రేణి లేదా లైబ్రరీ సైన్స్‌లో డిప్లొమా. లైబ్రేరియన్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ ప్రాధాన్యత అర్హతగా గుర్తించబడుతుంది

బి) లైబ్రేరియన్‌గా లేదా ఒక లైబ్రరీలో బాధ్యతాయుతమైన వృత్తిపరమైన హోదాలో కనీసం 7 సంవత్సరాల అనుభవం

సి) మంచి విద్యార్హతలు గ్రంథ ప్రచురణలో పరిశోధనా అనుభవం

(డి) ఫిజికల్ డైరెక్టర్ :

(ఎ) ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ లేదా అర్హ్స్ సైన్స్ తదితరము లలో మాస్టర్స్ డిగ్రీతోపాటు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా. ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ వున్నవారికి ప్రాధాన్యత యివ్వబడుతుంది

(బి) యూనివర్శిటీ స్థాయిలో గేమ్స్, స్పోర్ట్స్ నిర్వహించిన ఐదు సంవత్సరాల కనీస అనుభవం వుండాలి. గేమ్స్‌లో ఇంటర్ యూనివర్శిటీ, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న సామర్థ్యం వుండాలి.

(ఇ) కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ :

1. ఏ యూనివర్శిటీ నుండి అయినా ప్రథమ లేదా రెండవ తరగతిలో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా దానికి సమానమైన అర్హత

2. అడ్మినిస్ట్రేటివ్ హోదాలో ఐదు సంవత్సరాల అనుభవం లేదా ఐదు సంవత్సరాలపాటు అసిస్టెంటు రిజిస్ట్రార్స్/అసిస్టెంటు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ లేదా పైనాన్స్‌లో అనుభవం.

(ఎఫ్) అసిస్టెంటు రిజిస్ట్రార్స్ :

1. ఏ యూనివర్శిటీ నుండైనా ప్రథమ లేదా రెండవ తరగతిలో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా దానికి సమానమైన

2. అడ్మినిస్ట్రేటివ్ హోదాలో మూడు సంవత్సరాల అనుభవం లేదా ఒక అడిషనల్ సూపరింటెండెంటుగా ఐదు సంవత్సరాల అనుభవం.

నోట్ : 1) ఇంటర్నల్ అభ్యర్థులు అర్హత తరువాతివారైనవో నేడుగా నియామకానికి అర్హులే.

2, 1 9 1976 నాటి లిటర్ నెం. యస్ యు/టి ఎస్/75.77 ప్రకారం దరఖాస్తులు పిల్డువర్కువారు లేదా దరఖాస్తు చేసుకునవసరం లేదు. అదనంగా తమ అర్హతలను సమర్పించుకుంటే యివ్వబడుతుంది

3, సదుత్తర నిబంధనల ప్రకారం లెక్చరర్ పోస్టులకు. నాన్ టీచింగ్ పోస్టులకు మెరిట్ కు తగిలాలు పెడ్యూల్డు కులం, వెనకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు వున్నాయి

నిర్ణీత దరఖాస్తు ఫారాలను రిజిస్ట్రార్, నాగార్జున యూనివర్శిటీ, నాగార్జున సాగర్ వారి నుండి పొందగలరు. ఇందుకు నిర్ణీత పద్ధతిలో రాసిన దరఖాస్తులు అందించిన కవరు పై ఒక రూపాయి స్టాంపు అతికించి చిరునామా రిజిస్ట్రార్ నాగార్జున యూనివర్శిటీ, నాగార్జునసాగర్ పిన్ 522510 [ఎ పి] పేరుగా దాఖలు జరుగేలా పంపాలి

పైన తెలిపిన పోస్టులలో కొన్నింటిలోగానీ, మొత్తంగా గానీ భర్తీ చేసేందు లేదా ఇతర పోస్టులను యూనివర్శిటీకి కూడ్చు నుంది

(సం) కిలారు శ్రీమన్నారాయణ
రిజిస్ట్రార్

తేది 18 ఆగస్టు 1977

బందరులో గీత కార్మిక ప్రదర్శనకు సన్నాహాలు

కృష్ణాజిల్లాలో వివిధ తాలూకాలలో కార్యకర్తల సమధికోత్సాహం

విజయవాడ ఆగస్టు 23

నిర్బంధంగా అమ్మకాన నిషేధాన్ని విధించడానికి ఈ మధ్యన జరుగుతున్న తెచ్చిన డిమాండ్ చేస్తూ యానాల 29 న బందరులో కృష్ణాజిల్లా కలెక్టరు వద్దకు జరుపనున్న ప్రదర్శనను జయప్రదం చేయాలని వివిధ తాలూకాలలో జరిగిన గీత కార్మికుల సదస్సులలో నిర్ణయం తీసుకున్నారు

ప్రదర్శనలో నందిగామ తాలూకా నుండి 300 మంది పాల్గొనాలని, మైలవరం ప్లాకు నుండి 300 మంది పాల్గొనాలని దివితాలూకా నుండి 300 మంది పాల్గొనాలని తీర్మానాలు జరిగిన గీత పని వారల సదస్సులు నిర్ణయించాయి.

45 గ్రామాల నుండి 250 మందికిపైగా హాజరైన నందిగామ తాలూకా గీత పని వారల సదస్సు ఈ నెల 8 న శ్రీ కోమారి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది.

గీత వృత్తిని ఒక పరిశ్రమగా గుర్తించాలని గీత పనివారల వృత్తిని రెగ్యులరైజు చేయాలని కోరుతూ, మద్యపాన నిషేధ చట్టాన్ని తీసుకురావడానికి రాష్ట్ర గీత పనివారల సంఘ అధ్యక్షులు శ్రీ బి. ధర్మలింగం, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా గీత పనివారల సంఘ అధ్యక్షులు శ్రీ జక్కంపాటి శీతారామయ్య (పాములు) కార్యదర్శి శ్రీ పరిశె శ్రీ కృష్ణమూర్తి, రాష్ట్ర సంఘ నాయకులు శ్రీ వారాసత్యనారాయణ, విశాలాంధ్ర నిల్ ఎడిటర్ శ్రీ తొట్టి నరేంద్ర దేవ్, తాలూకా మార్కెటింగ్ సొసైటీ నాయకులు శ్రీ తుండ లక్ష్మీనారాయణ, గీత కార్మిక నాయకులు శ్రీ వీరంకిపాటి శేషయ్య, చిలకలపూడి వెంకటరావు, సువర్ణకుంట రామకృష్ణ, తోగి మోహనరావు పజ్జూరి నరసింహారావు, పరసా పద్మనాభం, వక్తృత్వం ప్రసంగించారు

ఈనెల 29 న బందరులో జరిగే గీత కార్మికుల ప్రదర్శనలో 300 మంది నందిగామ తాలూకా నుండి పాల్గొనాలని సదస్సు నిర్ణయించింది.

అనంతరం శ్రీ కోమారి రామకృష్ణ అధ్యక్షునిగా, శ్రీజక్కంపాటి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షునిగా, శ్రీ పరసా పద్మనాభం ప్రధాన కార్యదర్శిగా శ్రీ నాయుడు హనుమంతరావు, ఎన్. కె. రామారావులు సహాయ కార్యదర్శులుగా మరో 9 మంది సభ్యులుగా తాలూకా సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

మైలవరం ప్లాకు సదస్సు

28 గ్రామాల నుండి 425 మందికిపైగా హాజరైన మైలవరం దాయ గీత కార్మిక సదస్సు ఈనెల 16 వ తేదీన మైలవరంలో శ్రీ పజ్జూరి నరసింహారావు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర గీత పనివారల సంఘ అధ్యక్షులు శ్రీ బి. ధర్మలింగం ప్రసంగిస్తూ గీత కార్మికుల వృత్తికి భద్రత కల్పించాలని, వారికి అన్ని సౌకర్యాలను కల్పించాలని కోరారు మద్యపాన నిషేధచట్టం ప్రతిపాదనకు వ్యతిరేకంగా దేశంలోని పేద ప్రజలంతా ఐక్యంగా పోరాడాలన్నారు,

సదస్సులో యింకా శ్రీయుతులు వాకా సుబ్బారావు, కోమారి రామకృష్ణ, పరిశె కృష్ణమూర్తి, పరసా పద్మనాభం, తోగి, మోహనరావు ప్రభృతులు ప్రసంగించారు.

మద్యపాన నిషేధ చట్టం అమలు జరిగేదాకా లక్ష సంతకాలతో పంచ తరిపెట్టిన మెమొరాండంపై సంతకాలు సేకరించాలని సదస్సు తీర్మానించింది. అనంతరం శ్రీ తాతా వెంకటనారాయణ అధ్యక్షునిగా, శ్రీ మరీదు విక్టరు పజ్జూరి నరసింహారావు ఉపాధ్యక్షులుగా శ్రీ యిరాకాని అదినారాయణ జ్ఞానరావు, పంచ, మండ్రకొండ సుబ్బారావులు సహాయ కార్యదర్శులుగా మరో 11 మంది సభ్యులుగా జిల్లా సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

దివి తాలూకా సదస్సు

దివి తాలూకా గీతపని వారల సదస్సు ఈనెల 18 న పూడివూడి గ్రామంలో శ్రీ మరీదు విక్టరాస్వామి అధ్యక్షతన జరిగింది సమావేశానికి 40 గ్రామాల నుండి 250 మందికిపైగా హాజరయ్యారు.

సదస్సులో రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ ని. సర్వకుమారి జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ తాటి శీతారామయ్య కార్యదర్శి శ్రీ పరిశె శ్రీకృష్ణమూర్తి, సంఘాలుగా గీత కార్మికుల సమస్యలను సత్వర పరిష్కారానికి ఉద్యమించవలసిన అవసరాన్ని వివరించారు

జిల్లా సహకార కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ కాయగూరు దేవయ్యరావు దివి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దోనేపూడి దత్తు ఎల్లా వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పెనమలూరు కృష్ణమూర్తి ప్రసంగిస్తూ గీత కార్మికుల పోరాటానికి వ్యవసాయ కార్మిక సంఘం కమ్యూనిస్టు పార్టీల సంఘీభావాన్ని తెలియజేస్తూ ప్రకటించారు

మద్యనిషేధానికి వ్యతిరేకంగా సంతకాలు సేకరించాలని ఇందులో 29 న జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని సదస్సు తీర్మానించింది సంఘానికి పదమన్నారు శ్రీయుతులు తొట్లా దర్శయ్య రు 20 నాగిశెట్టి నాగేశ్వరరావు రు 116, యిరిపోషి రు 50 ఒకదాత రు 50, నడుపుకుడు సెంబర్‌వారు రు. 110 విరాలాలు వాగ్దానం చేశారు సభ్యత్వం చేర్పించారని నిర్ణయించారు

అనంతరం శ్రీ మరీదు వీరాస్వామి అధ్యక్షునిగా వేముల వెంకటేశ్వర్లు, రాజాపాటి రామమోహనరావు ఎన్. భవన్నారాయణ శ్రీ ఉపాధ్యక్షులుగా శ్రీ యిరిపోషి ప్రధాన కార్యదర్శిగా, వెంకటనర్సయ్య సహాయ కార్యదర్శిగా మరో 17 మంది సభ్యులుగా తాలూకా సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

కాకి పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ నారగాని భావన్నారాయణ, అవురుపూడి సర్పంచ్ శ్రీ బొరా దర్శయ్య, వేముల వెంకటేశ్వరరావులు సందేశాలిచ్చారు సదస్సుకు అయ్యంకి వెంకయ్య సర్పంచ్ శ్రీ రాజాపాటి రామమోహనరావు ఇంపాన పోములు చెప్పారు పోములు అనేకమంది పెద్దలు పాల్గొన్నారు.

బందరు తాలూకా కార్యకర్తల సమావేశం

బందరు తాలూకా గీత పనివారల సంఘ కార్యకర్తల సమావేశం ఈనెల 19 న బందరులో శ్రీ పామర్తి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది 25 గ్రామాల నుండి 35 మంది హాజరయ్యారు.

రాష్ట్ర సంఘ నాయకులు శ్రీ బి. ధర్మలింగం, కొలుకులూరి సుబ్బారావు ప్రసంగిస్తూ 29 న బందరులో జరుగనున్న గీత కార్మికుల ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఎనికేపాడులో సూపర్‌బజార్ డిపో

విజయవాడ, ఆగస్టు 22

ఎనికేపాడు గ్రామంలో విజయకృష్ణ సూపర్ బజార్ డిపోను యీ నెల 20 వ తేదీన ప్రారంభించారు.

అన్ని నిత్యావసర వస్తువులు, ప్యాన్సీ సామానులు అమ్మిస్తామని మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సూర్యారావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆహార ధాన్యాలకై ఐదురాష్ట్రాల అభ్యర్థన

జైపూర్, ఆగస్టు 23

వేసవికాలపు ఆహార కొరతనుండి ప్రజలకు ఆహార ధాన్యాలు కేటాయించవలసిందిగా యింతవరకు ఐదు రాష్ట్రాలు ఐదు రాష్ట్రాలు కేంద్రాన్ని అర్థించినట్లు కేంద్ర అర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ సతీష్ చంద్ర అగర్‌వాల్ నిన్న ఇక్కడ చెప్పారు.

కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఎక్కువ తరుగు 28 773 టన్నుల గోధుమలు, 7 766 టన్నుల బియ్యాన్ని కేటాయించవలసిందిగా కోరినట్లు ఆయన ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

అన్ని రాష్ట్రాలు ప్రభుత్వాలు గ్రామీణాభివృద్ధికి, పశుపాలకేతర వనరుల వినియోగానికి గాను యీ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా అగర్‌వాల్ విజ్ఞప్తి చేశారు.

ఈ పథకం క్రింద వివిధ రాష్ట్రాలకు 40 లక్షల టన్నుల ఆహార ధాన్యం యివ్వాలని కేంద్రం నిర్ణయించింది త్వరలోనే రాజస్థాన్ ప్రభుత్వం తన కోటా అడుగుతుందని అన్నారు.

భారత ప్రభుత్వ మార్గదర్శి సూత్రాలకు అనుగుణంగా రాష్ట్రాలకు కేటాయించిన గోధుమలు వినియోగించుకోవాలని ప్రశ్నలకు సమాధానంగా అగర్‌వాల్ చెప్పారు

ఈ పథకం క్రింద పెద్ద, మధ్య, చిన్న తరహా ఇరిగేషన్ పథకాలకు వరద నివారక చర్యలకు, భూసార, జలసంరక్షణ పథకాలకు, అడవుల పెంపకం, రోడ్లు, తదితర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు ఆహార ధాన్యాలు అమ్మిస్తామని ఆయన చెప్పారు.

కుల ప్రదర్శనను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యం. శ్రీహరి చేత పారిశ్రామిక నాయకులు శ్రీ మెట్ల వీరయ్య, పోళ శ్రీకృష్ణమూర్తి ప్రసంగించారు. తర్వాత తాలూకా సదస్సు జరపాలని నిర్ణయించారు.

రేడియో

గురువారం . ఆగస్టు 25
శ 1899 .. భాద్ర 3

హైదరాబాదు—ఎ

ప్రసారము

6.00 వందేమాతరం: 6.55 చిత్రాల జిల్లా సమాచార లేఖ: 7.15 సంగీత సుధ: ఓలేటి వెంకటేశ్వర్లు . గానం: 7.45 చిత్రసీమ: 8 30 వన్సు చంద్రశేఖర్: వీణ: 9 00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.30 ప్రాథమిక పాఠశాలలకు: 11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ఎన్సు చంద్రశేఖర్: వీణ: 1.10 హిందీ పాఠం: 2.10 హైస్కూళ్ళకు: 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5 30 వాద్యగోష్ఠి: 8 00 నాటకం: ఓ నాటకరంగం . నాటక. 8 45 జానపద గేయాలు: 9.30 అదే అధూరి . జాతీయ నాటకం: 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం: 6.55 జిల్లా సమాచార లేఖ: 7 15 వెలుగుబాట: 7.45 చిత్రతరంగిణి: 8.30 కందుకూరి వెంకటముని: నాదస్వరం: 9.00 ప్రసారసమాప్తి.

ప్రసారము II

11.30 ప్రాథమిక పాఠశాలలకు: 11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 కందుకూరి వెంకటమునిని: నాదస్వరం: 1.10 చిత్రతరంగిణి: 2.10 హైస్కూళ్ళకు: 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 చిత్రతరంగిణి: 8 00 నాటకం: ఓ నాటకరంగం . నాటక రంగం: సుమన్: 8.15 యువతాణి: 9.30 జాతీయ నాటకం: 10 30 ప్రసార సమాప్తి.

వెనిగండ్ల తాతయ్య, జంజనం మంగళాద్రి డిగ్రీ కాలేజి,
(మేనేజింగు బై : సి కె. హైస్కూలు కమిటి)
మంగళగిరి

ప్రకటన

తే. 24-8 77 వ తేదీనుండి B A., B.Com మొదటి సంవత్సరపు తరగతులు ప్రారంభింపబడును. B.A., B.Com తరగతులలో చేరగోరు విద్యార్థినీ, విద్యార్థులు వెంటనే ఆఫీసులో రు. 5/-లు చెల్లించి దరఖాస్తు ఫారములను పొందవచ్చును. పోస్టుద్వారా దరఖాస్తు ఫారములు పొందగోరువారు పోస్టు ఆర్డరు కింద 1 రూపాయి అదనముగా పంపవలెను. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు ఆఫీసు పనిచేయు వేళలలో అందచేయవలెను.

B.A. పార్టు I —ఇంగ్లీషు
పార్టు II —తెలుగు
పార్టు III — 1. పాలిటిక్సు, హిస్టరీ, ఎకనామిక్సు
2. ఎకనామిక్సు, పాలిటిక్సు, హిస్టరీ

B.Com పార్టు I —ఇంగ్లీషు
పార్టు II —తెలుగు

(సం) ఐ. వి. సూర్యనారాయణ,
సెక్రటరీ అండ్ కరస్పాండెంట్.



నాతెలుగు ఆడబడుచులకు నమస్సులతో
నేను ఇంతవరకూ విన్నూ ఖిలమాలు చూశాను,
విన్నూ పాత్రలు వేశాను, కాని 'జీవితమే ఒక నాటకం'
కథ మీదర్శకులు శ్రీ దాసరి వివరించినప్పుడు నాకు
తెలియకుండా నాకు కన్నీళ్ళు వచ్చాయి' ఇది కథ కాదు,
మనకు తెలిసిన కుటుంబాలు ఇలాంటివి విన్నూ వున్నాయి,
మన సినిమా ఫీల్డులోనే ఇలాంటి కుటుంబాలు వున్నాయి' అన్నను
ఒక గ్లాసు పాలు తాగకుండా చెయ్యడానికి ఒక ఉపగడ్డలు చాలు,
అలాగే చక్కటి సంపాదం విధిపాలు అవడానికి
ఒక చిన్నతప్పు చాలు! ఆతప్పు ఏమిటి? వనరు చేశారు? అవేవి
మీరు చిత్రంలో చూస్తారు కదా!.. కేవి-గాయత్రి (కవిత)
కుటుంబంలోగా మరో కుటుంబం విధిపాలు కాకూడదు,
అలా అయిన కుటుంబానికి మీరే సహాయం చెయ్యలేక
పోయినా 'అయ్యో పాపం! అని ఒక కన్నీటి బొట్టు రాలిస్తే చాలు!
ఈ చిత్రం నా భర్త (సత్యనారాయణ) గౌరవం కాపాడడానికి
నేను ప్రయత్నించాను! అని నేరమా? అపరాధమా? మీరు
చిత్రం చూసి చెబితే వంతో ఆనందిస్తాను! మీ ఆత్మకోల
కోసం వచ్చి చూస్తూ వుంటాను! చూచారోజుల తర్వాత
మీ ముందుకు వచ్చిన

దాసరి నారాయణరావు
యస్.వి.యస్. ఫిల్మ్స్
జీవితమే ఒక నాటకం
పావులూరి జానకి
సెం:11, కృష్ణమాచారిరోడ్
నుంగంబాకం, మద్రాస్-34.

శుభ విడుదల!
ఈ దిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

శ్రీ దుర్గా కళామందిరం	....	విజయవాడ
శ్రీ వెంకటేశ్వర టాకీస్ (ఎ.సి)	....	విజయవాడ
శేష్ మహల్	....	నెల్లూరు
రంగ మహల్	....	నెల్లూరు
నాజ్ థియేటర్	....	గుంటూరు
హరిహర మహల్	....	గుంటూరు
వెంకటేశ్వర టాకీస్	....	తెనాలి
గెయిటీ థియేటర్	....	తెనాలి
నవభారత్ పిక్చర్‌ప్యాలెస్	....	ఒంగోలు
తులసీరామ్ పేరడైజ్	....	ఒంగోలు
శాంతి థియేటర్	....	చీరాల
ప్రసాద్ పిక్చర్‌ప్యాలెస్	....	చీరాల
బృందావన్ టాకీస్	....	మచిలీపట్నం
శరత్ టాకీస్	....	గుడివాడ
శ్రీ సత్యనారాయణ టాకీస్	....	భీమవరం
నటరాజ్ థియేటర్	....	భీమవరం
వెంకట్రామ టాకీస్	....	ఏలూరు
రమా మహల్	....	ఏలూరు
విజయ టాకీస్	....	తాడేపల్లిగూడెం
రామతులసి థియేటర్	....	తాడేపల్లిగూడెం
అశోకమహల్	....	రాజమండ్రి
ఊర్వశి (ఎ.సి.)	....	రాజమండ్రి
లీలా మహల్	....	పాలకొల్లు
రత్నా టాకీస్	....	పాలకొల్లు
వీరనారాయణ టాకీస్	....	తణుకు
లీలా మహల్	....	అమలాపురం
వెంకటేశ్వర పిక్చర్‌ప్యాలెస్	....	నరసరావుపేట
నాగార్‌వాలి టాకీస్	....	నరసరావుపేట
థియేటర్ కల్పన	....	కాకినాడ
ఆనంద్ (ఎ.సి.)	....	కాకినాడ
థియేటర్ శ్రీలక్ష్మి	....	అనకాపల్లి
శ్రీ సత్యనారాయణ పిక్చర్‌ప్యాలెస్	....	అనకాపల్లి
శ్రీ సరస్వతి పిక్చర్‌ప్యాలెస్	....	విశాఖపట్నం
లీలా మహల్	....	విశాఖపట్నం
శ్రీ కృష్ణా సినిమా	....	విజయనగరం
అలంకార్	....	విజయనగరం
రామకృష్ణ థియేటర్	....	శ్రీకాకుళం
శ్రీనివాస మహల్	....	శ్రీకాకుళం
వి. వి. మహల్	....	తిరుపతి
శాంతి థియేటర్	....	అనంతపురం
ఆనంద్ (ఎ.సి.)	....	కర్నూలు
లక్ష్మీరంగా పిక్చర్‌ప్యాలెస్	....	కడప
శ్రీనివాస థియేటర్	....	చిత్తూరు
ముబారక్	....	బళ్ళారి
శాయి పిక్చర్‌ప్యాలెస్	....	ప్రొద్దుటూరు
శాంతి (ఎ.సి.)	....	హైదరాబాదు
కమల్	....	హైదరాబాదు
శ్యామ్ (ఎ.సి) ఖైరతాబాదు	....	హైదరాబాదు
శోభన బాలానగర్	....	హైదరాబాదు
పేరడైజ్ (ఎ.సి.)	....	సికింద్రాబాదు
కృష్ణా కళామందిర్	....	వరంగల్లు
సరోజ్	....	వరంగల్లు
రాఘవ మహల్	....	ఖమ్మం
శ్రీనివాస మహల్	....	ఖమ్మం
నాగార్జున	....	మిరియాలగూడ

రామకృష్ణా సినీ స్టూడియోస్ నిర్మాణం
నాతోడికోడళ్ళు
అధ్యక్షత యస్.టి.రామారావు
నేటి రాత్రి 9 30 గంటలకు నటరత్న ఎన్.టి.రామారావుగారి ప్రత్యేక వ్యాఖ్యానంతో వివిధ భారతి హైదరాబాద్, విజయవాడ కేంద్రములలో ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి!

విశాలాంధ్ర ఎడ్డాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు ఎడిటర్ : సి. రామచంద్రరావు,
ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004, R. No. 1138/57.

మానుకోట తాలూకాలో తీవ్ర కరువు పరిస్థితి

రుణాల వసూళ్ళకై రైతులనువేధిస్తున్న అధికార్లు

మానుకోట, ఆగస్టు 22

మానుకోట తాలూకా కమ్యూనిస్టు సమితి వ్యవసాయ కార్మికసంఘం యువజన సమాఖ్యల సంయుక్తసమావేశం శ్రీయుతులు ఏ. వీరభద్రయ్య, వి. బ్రహ్మం, వరవల్లి సర్వయ్యల అధ్యక్షతన ఇటీవల జరిగింది. జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎన్. వెంకట్రామయ్య, జిల్లా యువజన సంఘ కార్యదర్శి శ్రీ ఎం. వి. చౌహాన్‌లు హాజరయ్యారు.

శ్రీ ఎన్. వెంకట్రామయ్య జాతీయ సమితి, రాష్ట్రసమితి తీర్మానాలపై వివేచన యిచ్చారు.

అనంతరం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. సోమిరెడ్డి ప్రసంగిస్తూ తాలూకాలో వర్షాభావంవల్ల కరువు పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. వర్షం లేనందువల్ల మెట్టపైర్లు వేయలేదని, కుంటలకు చెరువులకు నీరురానందున వాటిక్రింద భూములలో కూడా పైర్లు వేయలేదని తెలిపారు. ఈ పరిస్థితివల్ల రైతాంగం తీవ్ర ఆందోళనలోనుండుతుండగా, అధికార్లు రుణాల వసూలుకై నిస్సహకరహా, మధ్యతరహా రైతాంగాన్ని నిరవధికంగా బాధిస్తున్నారని తెలిపారు. అంతే కాక రైతులు ఇండ్లనుండి ఏ వస్తువులూరికితే దాన్ని జప్తుగా తీసుకు వెళుతున్నారని తెలిపారు.

అనంతరం సమావేశంలో క్రింది తీర్మానాలు ఆమోదించింది:

తాలూకాలోని రాజుల కొత్తవల్లి, చెట్లపుస్పారం, ఇనుగుర్తి, కేసముద్రం పట్నవరి, అప్పారవల్లి మొదలగు ప్రాంతాలలో అడవులలేని భూములను సన్నకారు రైతులు అనేక సంవత్సరాల నుండి సాగుచేసుకుంటున్నారు. అయితే అటవీ అధికారులు వారిపై కేసులు పెట్టి అనేక విధాల బాధిస్తున్నారని తెలిపారు. అందుచేత అభూములు అడవులనుండి విడగొట్టి సాగుచేసుకున్న రైతులకు పట్టాలు యివ్వాలి.

తాలూకాలో హరిజన, గిరిజన, యితర బలహీనవర్గాల వారందరికీ ఇళ్ళస్థలాలను వెంటనే కేటాయించాలి.

అందరాయి, పోరంటోకు భూములను పేదలకు పోలాయించి వెంటనే పట్టాలు పట్టాలు ఏర్పాటు చేయాలి.

పాలేళ్ళకు సంవత్సరానికి 1100 జీతం యివ్వాలన్న నిర్ణయం అమలుజరగడంలేదు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలుజరగటంలేదు. ఈ విషయాలపై 7 వ తేదీ నుండి ఉద్యమం ప్రారంభించాలని మరో తీర్మానం చేశారు.

కాకినాడలో మురళీకృష్ణ లేబొరేటరీ

కాకినాడ ఆగస్టు 22

కాకినాడలో డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి స్థాపించిన మురళీకృష్ణ లేబొరేటరీకి ఈ నెల 15 న బయోకెమిస్ట్ ప్రొఫెసర్ శ్రీ పి. నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు. వైద్యశాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేట్ పట్టాలు పొందినవారు సైతం వారి కోదనలు కొనసాగించటానికి వీలుగా ఈ లేబొరేటరీని ఏర్పాటుచేశారు. ఇలాంటి లేబొరేటరీని ఏర్పాటుచేసినందుకు డాక్టర్ విజయలక్ష్మిని ప్రొఫెసర్ నరసింహారావు అభినందించారు.

ఒక ఏడాదిలోనే ప్రముఖ డాక్టరుగా గుర్తింపు పొందటం ప్రశంసనీయమని విజయలక్ష్మి సర్జింగ్ హోమ్ ప్రసవ వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించిన గైనకాలజీ ప్రొఫెసర్ డా॥ ఎం. లలిత కుమారి అన్నారు.

వైద్య వృత్తిలో మంచి పేరు తెచ్చుకున్నందుకు క్లినికల్ లేబొరేటరీని స్థాపించినందుకు, పేద పాడలనుకూడా సాదరంగా చూస్తున్నందుకు ముఖ్య అతిథి కాకినాడలోని సభ్యురాలు శ్రీమతి వై. సావిత్రీదేవి డా॥ విజయలక్ష్మిని అభినందించారు.

అధునిక పరికరాలతో, కష్టపడి రైతు పక్షపాతి అధ్యక్షత వహించిన గైనకాలజీ ప్రొఫెసర్ డా॥ ఎం. లలిత కుమారి అన్నారు.

వైద్య వృత్తిలో మంచి పేరు తెచ్చుకున్నందుకు క్లినికల్ లేబొరేటరీని స్థాపించినందుకు, పేద పాడలనుకూడా సాదరంగా చూస్తున్నందుకు ముఖ్య అతిథి కాకినాడలోని సభ్యురాలు శ్రీమతి వై. సావిత్రీదేవి డా॥ విజయలక్ష్మిని అభినందించారు.

అధునిక పరికరాలతో, కష్టపడి రైతు పక్షపాతి అధ్యక్షత వహించిన గైనకాలజీ ప్రొఫెసర్ డా॥ ఎం. లలిత కుమారి అన్నారు.

వైద్య వృత్తిలో మంచి పేరు తెచ్చుకున్నందుకు క్లినికల్ లేబొరేటరీని స్థాపించినందుకు, పేద పాడలనుకూడా సాదరంగా చూస్తున్నందుకు ముఖ్య అతిథి కాకినాడలోని సభ్యురాలు శ్రీమతి వై. సావిత్రీదేవి డా॥ విజయలక్ష్మిని అభినందించారు.

సంపన్న దేశాల సహకారానికై థారియా విజ్ఞప్తి

లండన్ ఆగస్టు 23

తమ ప్రజల జీవనపరిస్థితుల మెరుగుదలకు వర్ధమాన దేశాలు చేస్తున్న ప్రయత్నాలను సహకరించవలసినదిగా భారత వాణిజ్య మంత్రి శ్రీ మోహన్ థారియా పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలను విజ్ఞప్తి చేశారు.

వర్ధమాన దేశాలలో మెజారిటీ ప్రజలు దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారనిఅన్నారు.

ఈ ఎత్తుకు సామాజిక న్యాయం చేకూర్చకపోతే ధ్వంసమయ్యేది ఆర్థిక వ్యవస్థ ఒక్కటే కాదని ప్రజాస్వామ్య పారమిక సూత్రాలే కకావికలౌతాయని శ్రీ థారియా ఇక్కడ భారత - బ్రిటిష్ వ్యాపార వారి శ్రామికరంగ ప్రతినిధుల సమక్షంలో ప్రసంగిస్తూ చెప్పారు.

అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల మధ్య సంబంధాలు మానవతా దృక్పథంలో వుండాలని, ఇందుకు అవగాహన, సహకారం అవసరమని అన్నారు. వర్ధమాన దేశాలతో తమవాణిజ్య, ఆర్థిక సంబంధాలలో అభివృద్ధి చెందిన దేశాలు నిజమైన చిక్కులేమైనా వుంటే వాటిని సంప్రదింపులద్వారా పరిష్కరించు కోవాలన్నారు.

బహుళ ఉమ్మడిమార్కెట్ దేశాలు భారత్ నుంచి దుస్తుల ఎగుమతులపై విధించిన ఆంక్షల గూర్చి ఆ దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతానని శ్రీ థారియా అంతకు ముందు భారతదేశ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

నీటి గుండీలలోపడి ఇద్దరు పసిబిడ్డల దుర్మరణం

విజయవాడ ఆగస్టు 23

స్థానిక గాంధీనగరంలో నీటి డ్రెయిన్ ఒక నీటి గుండీలో పడి యిద్దరు పసిబిడ్డలు దుర్మరణం పాలయ్యారు.

నర్సయ్యనారాయణస్వామి గుడి సమీపాన ఒక యింటిలో నున్నం వేయటానికి నీళ్ళు పారుదల నిమిత్తం అమర్చిన గుండీ నిండా నీళ్ళు నిల్వ వుంటాయి. నున్నం వేస్తున్న యింటి బాచ్‌మెన్ పిల్లలు యిద్దరు ఆడుకుంటూ వెళ్ళి దానిలో పడిపోయారు. 11 సంవత్సరాల దాదాపు, నాలుగు సంవత్సరాల పాప మునిగిపోయారు. బాచ్‌మెన్ అప్పారావు దార్య కూలీగాయలు అమ్ముకొని జీవిస్తుంది [ఏ. వి.]

తాకూర్, మధులిమాయేల పెత్తందారీ ధోరణి

బీహార్ మంత్రివర్గ విస్తరణపై శ్రీ తివారీ విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

బీహార్ మంత్రివర్గం ఏర్పాటు తీరును పార్లమెంటు సభ్యుడు జనతాపార్టీ కార్యవర్గ సభ్యుడైన శ్రీ రామానందతివారీ విన్న ఇక్కడి విలేకరులతో అన్నారు.

ఈ మంత్రివర్గంలోకి వ్యక్తులు ఎంపిక, దీని సంఖ్య బలంచూస్తే పార్టీ తన పంథా నుండి వేరుపడుతున్నదని. ఏ ఆదర్శాలవల్ల పార్టీ ప్రజలకు వివరిస్తూ వస్తుందో వాటి వద్దనే రాజీపడుతుందనే మరోసారి రుజువవుతోంది అని ఒక పత్రికాగోష్ఠిలో ఆయన అన్నారు.

జయప్రకాష్ ఉద్యమంపట్ల కర్తృత్వం వహించినవారు, ఎమర్జెన్సీలో జైలుకెళ్ళి తప్పించుకోవడానికి క్షమాపణలు చెప్పుకున్న వారు కూడా ప్రస్తుత బీహార్ మంత్రివర్గంలో ఉన్నారు. వీరిలో కొందరికి అవకాశవాద రాజకీయ చరిత్ర వుంది.

మరికొందరు అసలు జనతాపార్టీనైనాటుగా వ్యతిరేకించారు అని తివారీ అన్నారు

ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ లేకనే పరిపార్టీ నాయకుడిగా ఎన్నికయిన వెంటనే మంత్రివర్గం సంఖ్య 32 దు అంచే జనతా పక్షాల సంఖ్యతో పది శాతానికి మించకుండ పకటించారు. కానీ ఇప్పుడా సంఖ్య 36 కు పెరిగిందన్నారు.

అంతా ఇదే వరస

జనతాపార్టీ సూత్రాలపై రాజీపడడం అవకాశవాదానికి లొంగిపోవడమనేది ఒకటి రెండు రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైంది కాదేమో. ఇలా మంత్రివర్గాల ఏర్పాటు విషయంలో మాత్రమే జరగడంలేదు జనతా పార్టీకి చెందిన మనమంతాఇలాంటి తప్పులు పద్ధతులుఅనుసరిస్తే ధారణ,ప్రజలకొంగెనను తగిలేటప్పటి మనసుకూడా జారిపోతారనడంలో వా కెలాంటి సందేహమూ లేదని అయన సన్నం చేశాడు

ఠాకూర్, లిమాయే బాధ్యులు

బీహార్ రాజకీయాలో చాలా కాలంగా కవిపిస్తున్న తప్పులు దోరణులు, నక్కిరణలకు ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్, జనతా విధాన కార్యదర్శి శ్రీ మధులిమాయే లిద్దరూ బాధ్యులన్నారు.

వా లిద్దరి పనితీరువల్ల రాష్ట్రంలో పార్టికి అంకితమై పనిచేసే కార్యకర్తలకు హృదయవేదన మిగుల్తోంది.

మంత్రివర్గం ఏర్పాటు చేసే విషయమై జనతా భాగస్వామ్య పార్టీ అధ్యక్షుడు శ్రీ రామన్ సంప్రదించారు కానీ సోషలిస్టు పార్టీ విషయం వచ్చేసరికి అయన మధులిమాయేతో సంప్రదించాడు. విలీనానికి ముందు సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడినైన నన్నుగానీ, కార్యదర్శి రామ్ సుందర్ దాస్‌ను గాని సంప్రదించలేదు.

ఠాకూర్ లిమాయేల మధ్య అహమ్మతుడి వల్ల ప్రస్తుతం మంత్రివర్గంలో లిమాయే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా ఉన్న జనతా ప్రభుత్వాలు గానీ ఎలాంటి తర్కలు తీసుకోలేదు అని ఆయన చెప్పాడు

త్రిపాక్షి సూత్రాన్ని ప్రస్తావిస్తూ ఉర్దూ మాట్లాడే ప్రాంతాలలో అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఇద్దేశించబడి నప్పటికీ దీని గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్రీకరించి అసలు లక్ష్యాలను దెబ్బతీసిందని శ్రీ ఎల్ యాస్ చెప్పాడు

10 రోజుల్లోగా కార్మిక సంఘాలచే విజ్ఞాపనల స్వీకరణ

న్యూఢిల్లి, ఆగస్టు 22

పారిశ్రామిక సంబంధాల దత్తంలో మార్పులపై విధాన సంబంధ సంఘాల అభిప్రాయాలను స్వీకరించేందుకు వీలుగా వచ్చే 10 రోజులలో వారు సమర్పించే మెమోరాండాలను స్వీకరించాలని సమ్మిళిత పారిశ్రామిక సంబంధాల త్రైపాక్షిక కమిటీ నేడు తీర్మానించింది.

పారిశ్రామిక వివాదాల పరిష్కారానికి సంబంధించిన నిబంధనలు, యంత్రాంగం వంటి అంశాలపై కమిటీ నేడు చర్చిస్తూ ప్రారంభించిన చర్చలలో పరిశీలించింది,

కమిటీలో ప్రాతినిధ్యం లేని అధికసంఖ్య సంస్థలు, సంఘాలు తమ అభిప్రాయాలను కమిటీ పరిశీలనకుపంపాలని కోరుతున్నాయని పలువురు సభ్యులు తెలిపారు.

పారిశ్రామిక సంబంధాలచట్టం తయారీలో వివిధ సంఘాలు, సంస్థల ప్రతినిధులు తెలియజేసే అభిప్రాయాలు ఎంతో తోడ్పడితాయని కమిటీ తెలియజేసింది

1977 సెప్టెంబరు 5వ తేదీ వరకు వివిధ సంఘాలు సంస్థల వద్ద నుండి మెమోరాండాలు స్వీకరించేందుకు కార్మిక మంత్రిత్వశాఖ జారీచేసిన రెండు సర్క్యులర్లు పారిశ్రామిక సంబంధాలు]కు అదికారం యివ్వబడింది.

రెండవభాషగా ఉర్దూ డిమాండ్‌ను ముస్లింమజ్లిస్ వదులుకోలేదు

మహమ్మద్ ఎలియాస్ ప్రకటన

న్యూఢిల్లి, ఆగస్టు 23

ఎక్కువ కాలం ప్రజలు ఉర్దూ మాట్లాడే అర్థం చేసుకునే రాష్ట్రాలలో ఉర్దూకు రెండవ అధికారభాష ప్రతిపత్తి యివ్వాలన్న డిమాండ్‌కు తమ పార్టీ యింకా కట్టుబడి వుందని అఖిలభారత ముస్లింలీగ్-యు పి. కార్యవర్గ సభ్యుడు శ్రీ మహమ్మద్ ఎలియాస్ విన్న యిక్కడ చెప్పాడు.

జనతాపార్టీ కార్యవర్గ సమావేశంలో కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ చేసినట్లు చెప్పబడుతున్న వ్యాఖ్యలకు సమాధానంగా ముజిస్ ఏర్పడినప్పటినుండి ఈ డిమాండ్ వుందని ఎప్పుడూ ఉపసంహరించు కోలేదని చెప్పాడు.

అనేక రాష్ట్రాలలో కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉర్దూ ముస్లింలతో పాటు ముస్లిం లుకాని వారుకూడా మాట్లాడుతారని, అర్థం చేసుకొంటారని అందువల్ల ఉర్దూ ఒక్క ముస్లింల భాష మాత్రమేకాదని మజ్లిస్ అభిప్రాయమని ఆయన చెప్పాడు.

ఉర్దూ కు తగిన స్థానం కల్పించడం జరుగుతుందని జనతాపార్టీ ఎన్నికల ప్రణాళిక వాగ్దానం చేసింది. అయితే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్రాలలో ఉన్న జనతా ప్రభుత్వాలు గాని ఎలాంటి తర్కలు తీసుకోలేదు అని ఆయన చెప్పాడు

త్రిభాషా సూత్రాన్ని ప్రస్తావిస్తూ ఉర్దూ మాట్లాడే ప్రాంతాలలో అభివృద్ధాను ప్రోత్సహించేందుకు ఇద్దేశించబడి నప్పటికీ దీని గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్రీకరించి అసలు లక్ష్యాలను దెబ్బతీసిందని శ్రీ ఎలియాస్ చెప్పాడు

కార్మికుల అరెస్టు

అనంతపురం, ఆగస్టు 23

అనంతపురంలోని, ఎస్సెస్ ఎగాడైటింగ్ ఇండస్ట్రీస్‌లో పిన్న సమ్మె జరుగుతున్న 33 మంది కార్మికులను అరెస్టు చేశారు.

ఈ ఫ్యాక్టరీలో యూనియన్నం ఈనెల 16 వ తేదీన లాకౌట్ ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

[ఏ వి]

ఖమ్మంలో పి. జి. కేంద్రం ఏర్పాటుకై డిమాండ్

ఖమ్మం, ఆగస్టు 22

జిల్లా కేంద్రమైన ఖమ్మం పట్టణంలో పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాన్ని నెలకొల్పవలసి యిక్కడ యీ నెల 14 న జరిగిన విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేసింది.

"మాక్సిస్టుభవన్"లో జరిగిన సదస్సుకు శ్రీ యం. రామారావు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాసులు నాయుడు ప్రసంగిస్తూ విద్యార్థులసమస్యలపరిష్కారంకొరకు అన్నివిద్యార్థి సంఘాలు ఐక్య కార్యాచరణకు తీసుకొని రావాల్సిన అవసరాలను నొక్కి చెబుతూ సమగ్ర కార్యక్రమాన్ని వివరించారు.

సదస్సు ప్రారంభానికి ఇటీవల మృతిచెందిన ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు సమితి పనిచేసిన కార్యకర్త శ్రీ దొండపాటి వెంకయ్యకు జోహార్లు అర్పిస్తూ, వారికుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తీర్మానించారు.

ఖమ్మంజిల్లాలో 6 డిగ్రీ కళాశాలలున్నాయని, అక్షరాస్యతలో ఉత్తీర్ణులైన విద్యార్థులు పోస్టుగ్రాడ్యుయేట్ చదువుకై ఇతర ప్రాంతాలకు వెళ్ళలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది గనుక ఖమ్మంలో పి. జి. సెంటర్ నెలకొల్పాలని సదస్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించింది.

భద్రాచలంలో డిగ్రీ కళాశాల స్థాపించాలని హాస్టళ్ళలో సీట్లు పెంచాలని, ప్రస్తుత విద్యార్థులకు యిస్తున్న గ్రాంట్లు పెంచుతూ, సంవత్సరాంతంలోనే స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని, పాఠ్యగ్రంథాలను వాళ్ళ భాషలో ప్రచురించి యివ్వాలని, హాస్టళ్ళలో సమస్యలు పరిష్కరించాలని, హోటళ్ళ రేట్లు తగ్గించాలని తీర్మానాలు చేశారు.

కేరళలో లక్షమందికి ఉపాధి పథకం

తిరువనంతపురం, ఆగస్టు 23

రు. 23 కోట్ల వ్యయంతో లక్ష మందికి పని కల్పించే కేరళ కార్మికగ్రామీణ పరిక్షేమ పథకాన్ని ఈనెలాఖరు నాటికి కార్యక్రమంలోకి తుదిరూపు మిచ్చేందుకు కార్మిక గ్రామీణ పరిక్షేమ కమిషన్ ఒక బృందాన్ని పంపుతుందని రాష్ట్ర రోడ్డు ఉపాధ్యక్షులు శ్రీ వి. పి. జ్ఞానరామకృష్ణన్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

రోడ్డు నిర్మాణ ఇతర కార్యక్రమాలకు ఈ కమిషన్ రు. 2 కోట్లకు పైగా కేటాయించిందట్లేదు.

గుంతకల్లులో రైల్వే కార్మికుల సామూహిక నిరాహారదీక్ష

రిట్రెంచ్ చేయబడిన కార్మికులను వెంటనే చేర్చుకోవాలని వివిధపార్టీల, ట్రేడ్ యూనియన్ల నాయకుల డిమాండ్

గుంతకల్లు ఆగస్టు 23

గుంతకలు రైల్వే డివిజన్‌లో కొనగింపబడిన 300 మంది ఎ. పి. యస్. కార్మికులను వెంటనే ఉద్యోగాలివ్వాలని కోరుతూ డివిజనల్ సూపరింటెండెంటు ఆఫీసు ఎదుట యీనెల 9 న సామూహిక నిరాహార దీక్ష చేశారు.

అత్యవసర పరిస్థితి కాలంలో. అంతకు ముందు రిట్రెంచ్ చేయబడిన ఎ పి ఎస్ కార్మికులు దాదాపు 300 మందికి వెంటనే ఉద్యోగాలివ్వాలని వారి పూర్వపు పనికిని పునరుద్ధరించాలని రెండుమూడేళ్ళుగా పోరాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న యీ సమస్యను పరిష్కరించనిదో పక్షంలో దర్నా పూనుకోవాలని చేసిన విజ్ఞప్తుం మేరకు దక్షిణమధ్యరైల్వే ఎంప్లాయీస్ యూనియన్ నాయకత్వాన ఈ కార్యక్రమం చేపట్టబడింది.

అనంతపురంలోని జనతాపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ కిరణ్‌కుమార్‌రెడ్డి కర్నూలుజిల్లా మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ టి. నరసింహయ్య, అఖిలిండియా లోకోరన్నింగ్ స్టాఫ్ గుంతకలు డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీ కె రాజన్న, అనంతపురంలోని కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గసభ్యులు శ్రీ బి. టి. సుకిరన్న, రైల్వే లేబర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి శ్రీ పి. నారాయణస్వామి తదితర నాయకులు నిరాహారదీక్ష వద్ద సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ కార్మికులంతా సంఘటితంగా కృషి చేయాలన్నారు. రిట్రెంచ్ చేయబడిన కార్మికులను వెంటనే చేర్చుకోవాలని ఎదుత్వాన్ని డిమాండ్ చేశారు గుంతకల్లు డివిజనల్ సూపరింటెండెంటుకు తీర్మానాలు పంపారు.

విశాఖజిల్లాలో అదనంగా 40 వేల హెక్టార్లభూమి సాగుకు అవకాశాలు

విశాఖపట్నం, ఆగస్టు 23

ఈ సంవత్సరం రబీ పంట కాలంలో విశాఖపట్నం జిల్లాలో అదనంగా 40 వేల హెక్టార్లకు పైగా భూమి సాగుకు కిందికి వస్తుందని రాష్ట్ర భూగర్భ జలాలశాఖ కనిపెట్టిన భూగర్భ జలాలు లభించే మూడవ ప్రాంతాలలో ఈ అదనపు భూమి సాగులోకి వస్తుంది

మొత్తం బోర్ వెల్స్ వేయడానికి ప్రణాళికలను పూర్తిచేయడమైనదని, ఒక్కొక్కబోర్ వెల్ 10 ఎకరాలకు నీటిసరఫరా చేస్తుందని అధికారవర్గాలు తెలిపాయి. రు. 1 కోటి వ్యయం చేయడ్డ ఈ బోర్ వెల్స్ ఏర్పాటు ఎకరాన్ని విశాఖ సన్నకారు రైతులు వ్యవసాయం కార్మికులు అభివృద్ధిపరిచే స్కీమ్ ద్వారా సహాయంతో వ్యవసాయశాఖ చేపడ్డ పథకం.

విశాఖజిల్లాలో అదనంగా 22 వేల హెక్టార్ల భూమి సాగులోకి వస్తే 68 800 రైతులు, 13.500 బోర్ వెల్స్ ప్రస్తావనకి వస్తుంది. ఈ పథకం చేపట్టేందుకు రు. 90 కోట్ల పెట్టుబడి అవసరం.

రూబుల్-రూపాయి విలువ నిర్ణయంపై చర్చలు మంగింపు

మాస్కో ఆగస్టు 23

రూబుల్-రూపాయి మారక విలువ నిర్ణయించే సోవియట్ - భారత్ వాణిజ్యపరమైన చర్చలు నిన్న ఇక్కడ ముగియాయి చర్చలో కొంత పురోభివృద్ధి వున్నదని అధికారులు చెప్పారు ఈ చర్చలు త్వరలో పునః ప్రారంభమవుతాయి.

తడిసి నానిపోయి, మక్కిపోయి, రాళ్ళుకలిసి, మనుషులు తినటానికి వీలులేని బియ్యం సరఫరా

విశాఖజిల్లా పౌరసరఫరాలాధికారి, గిడ్డంగుల మేనేజరు పద్దకు వందలాది మహిళల సమాకరణ, మెమోరాండాలు సమర్పణ

విశాఖపట్నం, ఆగస్టు 23

ఇక్కడ ఈనెల 12 న చౌకధరలదుకాణాల ద్వారా సరఫరా చేసిన బియ్యం వర్షంలో తడిసి, నానిపోయినవి, ముక్కిపోయినవి. విపరీతంగా రాళ్ళుకలిసి మనుషులు తినటానికి వీలుకానివిగా వున్నాయి

ఇలాంటి బియ్యం 30 కోటాలు వందలం. తినటం ఎంతకష్టమో హానికరమో అర్థం చేసుకోవాలని కోరుతూ 12 వ తేదీనే విశాఖజిల్లా పౌరసరఫరా అధికారికి 200 మంది మహిళలతో ఒక మెమోరాండం యివ్వబడింది.

వచ్చే నెలనుండి మంచి బియ్యం గోధుమలు సరఫరా చేస్తామని అయన చెప్పారు. మహిళలకు గృహ నిర్వహణకోసం పాటు, ఇదికూడా బాగా కరమైన విషయమని, యీ లోపాన్ని దృష్టిలో పెట్టుకొని స్వేచ్ఛంగా 1 నుండి మంచిబియ్యం సప్లయి చేయవలసిందిగా ఆహార గిడ్డంగి మేనేజరుతో మహిళా కార్యకర్తల ఎదుటే చెప్పాడు.

భారత ఆహార గిడ్డంగులశాఖ బియ్యం సరఫరా అయినప్పుడు డిపోవారు యిచ్చిన రసీదులను దృష్టాంతాలు 16 వ తేదీన 300 మంది మహిళలు గిడ్డంగుల మేనేజరు పద్దకు వెళ్ళి మెమోరాండం యిచ్చారు.

ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి శ్రీమతి కె యశోదా బాయి, శ్రీమతి యం. అమ్మి నాయకత్వం వహించారు.

గోపాలపట్నం మూడవవార్డు, నిలకపేట, తండ్రిలంకపేటలనుండి పెద్దమంది మహిళలు పాల్గొన్నారు.

మార్కాపురంలో మహిళల ప్రదర్శన

ప్రకాశంజిల్లా మార్కాపురం పట్టణంలో ఈనెల 5 న మహిళాసమాఖ్య ఆధ్వర్యాన అధికధరలకు నిరసనగా 200 మంది మహిళలు ప్రదర్శన జరిపారు.

శ్రీమతి పూలా తాయమ్మ శ్రీమతి రాజుల వల్లి రమణమ్మ తదితరుల నాయకత్వాన తహశీల్దారుకు మెమోరాండం యివ్వబడింది.

ప్రతిపక్షపురం ఎలా పెరిగిపోతున్నదో వారు వివరించి, మార్కాపురం పట్టణం అక్రమపరిశీలన కమిటీని నియమించవలసిందిగా కోరుతూ, ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి సూచనను తహశీల్దారు ఆమోదిస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ యిచ్చారు.

వెల్లూరు సర్వోదయ కాలేజి టీచర్ల సమ్మె

వెల్లూరు, ఆగస్టు 23

వైద్యకేటు మేనేజిమెంటు క్రింద వున్న స్థానిక సర్వోదయ కాలేజి టీచర్లు యు జి సి. వేతనాలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22 నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

టీచర్లు అంతకుముందు విజ్ఞప్తులు చేసినప్పటికి. మేనేజ్‌మెంటు పెడచెవి పెట్టడంతో సమ్మెకు పూనుకోవాల్సి వచ్చింది.

టీచర్ల డిమాండ్స్ పట్ల సానుభూతి కాలేజి విద్యార్థులు నిన్న క్లాసులు హాజరు కాలేదు

వరంగల్‌లో దొంగల బెడద

వరంగల్ ఆగస్టు 23

వరంగల్‌లో మధ్యలో పట్టణ గస్తీలు ప్రజలు లాంటి అయినా [illegible] వల్ల పోలీసు ముఠా ఈనెల 19వ తేదీ రాత్రి ఒక యింటి తలుపులు పగులగొట్టి లోపల వున్నవారిని గాయపరచి రు 450) విలువ గల బంగారు నగలు, ఒక రిస్టు వాచీ నగదు దోచుకున్నారని దేవ్వాటి పోలీసు సూపరింటెండెంట్ చెప్పారు.

పరువాడ మండలానికి పోలీసులు వెళ్ళి [illegible] కొంగలు పారిపోయారు. పోలీసు [illegible] యిచ్చిన సమాచారం మేరకు [illegible] పరువాడ మండలానికి [illegible] పోలీసులు [illegible] కాలేదు

మార్కెట్ ధరలు

విజయవాడ, ఆగస్టు 23

విజయవాడ అసిస్టంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 23 8-77 నాటి టోకు ధరలు క్వింటాల్‌కు సంధి ఇచ్చులు, పప్పులు మినహా)

ధాన్యం

	మహారి	అప్పుడు
విజయవాడ	116 66	95 00

బియ్యం

విజయవాడ	195.00	162.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	280.00	305 00
రాజమండ్రి	210 00	285 00
గుంటూరు	280.00	305.00

	పెసలు	శనగలు
విజయవాడ	202 00	200.00
రాజమండ్రి	230 00	—
గుంటూరు	20000	185 00

	బెల్లం	
	1 వ రకం	2 వ రకం
తాడేపల్లిగూడెం	—	—

ధనియాలు

గుంటూరు	500 00
విజయవాడ	650 00

మిర్చి

	1 వ రకం	2 వ రకం
గుంటూరు	725 00	500.00

పసుపు

	కొమ్ములు	వుండలు
నిడదవోలు	—	—
కడప	632 00	—
కందుకూరు	375 00	930 00

కొబ్బరికాయలు

	1000 కాయలు	
	పాలవి	
విజయవాడ	800 00	900 00
నాదకొల్లు	750 00	825 00
రాజమండ్రి	650.00	750.00

వేరుశెనగ

	నూనె	నూనె
విజయవాడ	—	1003 00

చింతపండు

	1 వ రకం	2 వ రకం
విజయవాడ	300.00	290 00

బంగారం	619 00	వెండి 1182

బంగారం - వెండి

	కిలో వెండి	సవరు బంగారం
విజయవాడ	1162.00	620.00

అఫిడవిట్ దాఖలుకు టైమ్స్ ఆఫ్ ఇండియా విలేకరికి కోర్టు ఉత్తర్వు

శ్రీమతి గాంధీపై కోర్టుధిక్కరణ నేరారోపణ కేసులో

అలహాబాద్, ఆగస్టు 23

ఫిబ్రవరి ఆరవ తేదీన మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ పత్రికా గోష్ఠి వార్త నందిన టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక న్యూఢిల్లీ విలేకరిని కోర్టు ముందు అఫిడవిట్ దాఖలు చేయాల్సిందిగా అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది.

ఫిబ్రవరి 8 వ తేదీ పత్రికలో ప్రచురించబడిన ఈ వార్తలు జనసీ టె ఎం. ఎల్. నిన్హాపై "అర్థరాత్రి కూడిన వ్యాఖ్యలున్నాయని అందువల్ల హైకోర్టు ధిక్కారం నేరం క్రింద చర్యలు తీసుకోవాలని వ్యాపారి శ్రీ రాకేష్ ద్వివేది దరిభాస్తు పెట్టారు.

శ్రీమతి ఇందిరాగాంధీపై కోర్టు ధిక్కరణ నేరాన్ని విచారించాలని అయన తన దరఖాస్తులో కోరారు. శ్రీమతి గాంధి, తన ఎన్నికను సవాలు చేసిన కేసులో అలహాబాద్ హైకోర్టుతీర్పును వ్యతిరేకిస్తూ కోర్టును అవమానపరచే రీతిలో వ్యాఖ్యలు చేశారని, అవ్యాఖ్యలను ప్రచురించిన టైమ్స్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ పత్రిక సంపాదకుడు, ముద్రాపకుడు కూడా కోర్టు ధిక్కరణ నేరానికి పాల్పడ్డారని శ్రీ రాకేష్ ద్వివేది అన్నారు.

తన ఎన్నికను సవాలు చేసే కేసులో న్యాయమూర్తి జె. ఎం. ఎల్. నిన్హా కొంతమంది ప్రతిపక్ష నాయకులతో సమ్మిళితయ్యారని, ఆ తీర్పు ప్రకటించక ముందే ప్రతిపక్ష నాయకులకు తెలుసునని శ్రీమతి గాంధీ అన్నట్లు శ్రీ ద్వివేది పేర్కొన్నారు.

కోర్టుధిక్కరణనేరంపిటిషన్ విచారిస్తున్న జస్టిస్ సి. ఎస్. పి. సింగ్, జస్టిస్ బి. ఎన్ సక్సేనాలు టై